# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 23 - ఏప్రిల్ - 2026 : పేజీలు 12


## మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసు శాఖ పెద్దపీట



### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం. ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లావ్యాప్తంగా మహిళలు, చిన్నారుల భద్రతపై తమ పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. అనంతపురంలోనిపోలీస్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన

మిగతా 2లో

## ఏమప్పా ఇంతియాజ్ ఇదేమి పని?



- ప్రభుత్వ కొలువులో ఉండి ప్రధానిపై స్టేటస్‌లో సెటైర్లు
- ఆగ్రహంలో బీజేపీ యువ దళం
- టచ్ చేస్తే హెచ్ఎన్ఎస్ఎస్‌లో ఓ డిటీగా విధులు
- బిజెపి పెద్దల వరకు పోయిన ఫిర్యాదు
- ఏ క్షణమైనా ఉద్యోగం ఊడే అవకాశం

**అనంతపురం, ఏప్రిల్ 22 మనంన్యూస్ :** మావోలు టెర్రరిస్టుల కన్నా ఆల్ ఖైదా రేంజ్‌లో తన మనసులోని భారత ప్రధానిపై ఉన్న ఉద్యేగాన్ని స్టేటస్ రూపంలో పెట్టుకుని తీరా తన ఉద్యోగం ఊడిపోయే పరిణామా లకు దారి తీసుకున్నాడు ఓ ప్రభుత్వ ఉద్యోగి.ఎవరా ఉద్యోగి అని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా వివరాలు సేకరించగా ఆయన ఎవరో కాదట మన హంద్రీనీవా సుజల స్రవంతి భూసేకరణ విభాగం అనంతపురం జిల్లాలో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఇంతియాజ్





అని తెలిసింది. ఈయన పెట్టినస్టేటస్ ఎలా ఉంది అంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీ టీ తీసు కెళుతున్నట్లుగా ఇతర విదేశాలకు చెందిన ప్రధానులకు టీ ఇస్తు న్నట్లుగా , వారికి ఆ టీ నచ్చక మన దేశ ప్రధానిని అక్కడే చిత కొట్టినట్లుగా ఉన్న

మిగతా 2లో

అధికారంలో వైసీపీ ఉన్న సమయంలో ఇంటి నుండి కాలు బయట పెట్టలేదు. కనీసం ప్రతిపక్ష హోదాలో అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదు. కేవలం మనసున్న రా'రాజు' లాంటి ఎమ్మెల్యేల పుణ్యమా.. ఎవరు ఊహించని నిత్య కాసులు కురిపించే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వరించింది. ఆ పదవి ఆమెను చూసి ఇచ్చింది కాదు, కేవలం కూటమి ప్రభుత్వ అతి నమ్మకం.. పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తుందన్న ఆలోచనతో ఇచ్చింది కాదు.. కాదు.. వచ్చినదే. అయితే ప్రభుత్వం ఆమెపై ఉంచుకున్న నమ్మకం కేవలం నెలలు గడవకనే వమ్ము చేస్తుందన్న బహిరంగ విమర్శలు వినిపించాయి. ఆ విమర్శలను లోతుగా 'మనం' దినపత్రిక బృందం పరిశీలన చేయగా.. ఎన్నో మరెన్నో విషయాలు పక్కా విశ్వసనీయ వర్గాల ద్వారా ఆధారాలతో పాటు వెలుగులోకి వచ్చాయి. ఆ ఆధారాలకు అనుగుణంగానే.. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వరించక ముందునే డిసెంబర్20, 2025న 'భళా బల్లా' అంటూ ఒక కథనాన్ని ఆమె కార్పొరేటర్‌గా ఉన్నప్పటి నుండి ఆ తర్వాత టీడీపీలో కనిపించకుండా పని చేసినప్పటి వరకు ప్రతిదీ వివరిస్తూ.. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వరిస్తుండడాన్ని వివరించాం. ఆ తర్వాత ఏప్రిల్ 18, 2026న 'బల్లా వారి దందా' అంటూ మరొక కథనం.. మళ్లీ వెను వెంటనే ఏప్రిల్ 19న మార్కెట్ యార్డులో 'సీసీ కెమెరాలకు ముసుగేసి' వారి సిబ్బంది చేస్తున్న దందాను స్పష్టంగా కెమెరా చిత్రాలతో పాటు వివరించాం. ఇవన్నీ మరవక ముందే పరిశీలించే కొద్దీ సమాచారం 'బల్లా వారి బస్తీమే సవాల్' అన్నట్లుగా వ్యవహారం వెలుగులోకి వస్తుంది.

(కథనం - 4)

## బల్లా వారి బస్తీమే సవాల్




**అనంతపురం, ఏప్రిల్ 22 మనం న్యూస్:** ఇదివరకే మార్కెట్ యార్డ్ లో కొందరు సిబ్బంది వసూళ్ల దందాను చిత్రాలతో పాటు వివరించారు, అదేవిధంగా మార్కెట్ యార్డ్‌లో కొరవడిన సీసీ కెమెరాలు నిఘా అంటూ, చీనీ కాయల వేలంపాట, మార్కెట్ యార్డ్ లోపల గదుల గ“లీజ్ ల వ్యవహారం మరో కథనాన్ని స్పష్టంగా తెలియజేశాము. ఇదంతా ఒక ఎత్తు అయితే

### నగరపాలకకు ఆస్తి పన్ను చెల్లింపులో బల్లా వారి పంగనామాలు....

అవును మీరు వింటున్నది అక్షరసత్యం. మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి ఏమో సోషల్ మీడియాలో తాను పుట్టుకతోనే కోటీశ్వరులని, తమకు ఆస్తులు బోలెడన్ని ఉన్నాయని, గతంలోనే బిఎండబ్ల్యూ కారు లోనే తిరిగామని, మార్కెట్ యార్డ్ తరపున

మిగతా 2లో



- రూ.23.69 లక్షల్లో ఆస్తి పన్నుకు పంగనామం !
- 2023 నుండి 2026 వరకు జఠిలంగా మారిన మొండి బకాయిలు
- మార్కెట్ యార్డ్‌లో బెదిరింపుల పర్వం.. నగరపాలకలో ఫిరాయింపుల యవ్వారం
- సప్తగిరి బల్లా లాడ్జ్‌కు 'నో ట్యాప్ నో టాక్స్'
- అంతా గమనిస్తూ.. ఆగ్రహంగా అనంత ప్రజానీకం
- అనంత అర్బన్ కూటమికి ఇదొక మచ్చ
- ఇదీ పతి సమేతంగా బల్లా పల్లవి ఆటలు

## లేపాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ పదవి ఎవరిది?

### స్థానికులకు అవకాశం దక్కేనా ?

**లేపాక్షి ఏప్రిల్ 22 మనంన్యూస్** : ప్రపంచ ప్రసిద్ధి పొందిన లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ధర్మకర్త (చైర్మన్) నియామకంపైమండల వ్యాప్తంగా చర్చలు ఊపందుకున్నాయి. ఆలయ ప్రాధాన్యత దృష్ట్యా ఈ పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్నది భక్తుల్లో ఆసక్తి, ఆత్రుత కలిగిస్తోంది.స్థానిక భక్తుల అభిప్రాయం స్పష్టంగా కనిపిస్తోందిఎప్పుడూ అందుబాటులో ఉండే స్థానిక వ్యక్తికే బాధ్యత ఇస్తే ఆలయ నిర్వహణ మెరుగుపడుతుందని వారు భావిస్తున్నారు. ఆలయ ప్రతిష్టతాపై అవగాహనా. రోజు వారీ సమస్యలు, భక్తుల ఇబ్బందులు,

మిగతా 2లో



## రైతు ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలి

○ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ○ వివిధ ప్రాథమిక రంగాల అధికారుల సమీక్షా సమావేశంలో వెల్లడి



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** రైతు ఆదాయం పెంచే దిశగా ప్రాథమిక రంగాల శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ ప్రాథమిక రంగాల శాఖ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించి పలుసూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ముఖ్యంగా జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం చేయడానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన ప్రైమరీ సెక్టర్ సమావేశంలో చర్చించిన అంశాలు నిర్ణయాలపై సమీక్షిం చడంతో పాటు ప్రస్తుతప్రగతి గురించి సంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 7లో

## కూలీల రెక్కల కష్టం చెల్లించేదేప్పుడు...!

✦ కూలీ సొమ్ము కోసం ఉపాధి కూలీలు ఎదురుచూపు..

✦ రూ. 85 లక్షలు బకాయిలు చెల్లించాలి



**ధర్మవరంఅర్బన్ ఏప్రిల్ 22, మనంన్యూస్:** వలసలు నివారణ కోసం స్థానికంగా ఉపాధి కల్పించాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రెక్కల కష్టం చేసిన కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో ఉపాధి హామీ కూలీలు ఆర్థికంగా



మిగతా 2లో



## ఏమప్పా ఇంతియాజ్ ఇదేమి పని?

ఈ స్టేటస్‌వీడియో మొన్నటి వరకు రచ్చ రంబోలా చేసింది. ఈ స్టేటస్ వీడియో పై ఇప్పటికే బీజేపీ యువదళం నాయకులు రాష్ట్రస్థాయి బిజెపి నాయకులకు ఫిర్యాదు చేశారు. వారు సైతం జిల్లా అధికారులకు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేశారని, ఆ కోణంలోనే జిల్లా అధికారులు విచారణ చేపడితే ఈ డిప్యూటీ తహసిల్దార్ పదవి ఊడే అవకాశం కూడా లేకపోలేదని తెలుస్తుంది. ఒకవేళ ఉన్నతాధికారులు ఈ ప్రభుత్వ అధికారిపై చర్యలు తీసుకొని పక్షంలో బిజెపి యువదళం, బీజేవైఎం నాయకులు ప్రత్యక్ష ఆందోళనలకు సైతం దిగుతామని మనం న్యూస్ కు తెలియజేశారు.

## కూలీల రెక్కల కష్టం చెల్లించేదెప్పుడు...!

ఇబ్బం దులు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బకాయి బిల్లులు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు. ధర్మవరం మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు చేశారు. ప్రతి వారం బిల్లు చెల్లించాల్సి ఉంది. కానీ 10 వారాల నుంచి 4300 మంది కూలీలకు రూ. 85లక్షలు కూలీబకాయిలు చెల్లించాల్సిఉంది. చేతల కష్టం చెయ్యి కందక ఇల్లు గడవడం కష్టంగా ఉందని ఉపాధ్యాయ కూలీలు ఆవేదన వ్యక్తులు చేస్తున్నారు. ప్రతివారంసకాలంలోబిల్లులుచెల్లించాలనివారు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ ఫీజులు చెల్లించాలి: భాగ్యమ్మ, సుబ్బారావు పేట పట్టణాలకు వలస వెళ్లకుండా స్థానికంగా కల్పించిన ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ పనులకువెళ్లాను. ప్రతివారంబిల్లులుచెల్లించలేదు. దీంతో పిల్లల ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నాను. ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని కోరుతున్నాను. నివేదికలు సిద్ధం చేసి ఉంచాము: సుధాకర్, ఏపీఓ, ధర్మవరం కూలీలకు బిల్లులు బకాయి ఉన్నది వాస్తవమే. ప్రతివారం బిల్లులు నివేదికలు సిద్ధంచేసిఆన్లైన్లో ఉంచడం జరిగింది. కూలీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బిల్లులు మంజూరు కాగానే వారి ఖాతాల్లో జమవుతుంది.

## లేపాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ పదవి ఎవరిది?

ఆలయ శుభ్రత వంటి అంశాలను దగ్గరుండి పరిష్కరించే అవకాశం స్థానికులకే ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఇక మరోవైపు, రాజకీయంగా ఈ ధర్మకర్త పదవి కూటమి భాగస్వామ్యంగా భారతీయ జనతా పార్టీ కి వెళ్లిందన్న ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ ఎవరిదైనాస్థానికతే ప్రధాన ప్రమాణంగా ఉండాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. సామాజిక కోణంలోకూడాచర్చలుజరుగుతున్నాయి. గతంలో అధికంగా అగ్రవర్ణాలకే ఈ పదవులు కేటాయించారనే అభిప్రాయం ఉండగా, ఈసారి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవకాశం ఇవ్వాలని కొంతమంది స్థానికులు కోరుతున్నారు. ఇది సామాజిక సమతుల్యతకు దోహదపడుతుందని వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. ఆయన స్థానికులకు ప్రాధాన్యం ఇస్తారా? లేక ఇతర ప్రభావశీలులకు అవకాశం కల్పిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. "ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యం దృష్టిలో పెట్టుకుని సరైన వ్యక్తిని ఎంపిక చేయాలనీ మండల ప్రజలు కోరుకుంటున్నారు

## ఎంఈఓ-1గా నాగేంద్ర బాధ్యతల స్వీకరణ...



**గోరంట్ల ఏప్రిల్ 22 మనంన్యూస్** : అగలి మండల నూతన విద్యాశాఖ అధికారి-1గా గోరంట్లకు చెందిన నాగేంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ, ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ, మండలంలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు శాతం పెంపు, డ్రాప్ అవుట్‌లను తగ్గించడం వంటి అంశాలపై కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా డిజిటల్ విద్యా విధానాల అమలు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఉపాధ్యాయులందరితో సమన్వయం కలిగి పని చేస్తూ, ప్రతి పాఠశాలలో విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడం తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, మిత్రులు చెన్న కృష్ణారెడ్డి, నాగరాజు, దామోదర్ రెడ్డి, బాబ్జాన్ తదితరులు నాగేంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. గోరంట్ల గ్రామస్తులు కూడా ఆయనకు అభినందనలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో అగలి మండల విద్యా రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు

# బల్లా వారి బస్తీమే సవాల



పల్లవి పక్కన మాట్లాడుతున్న ఆ వ్యక్తి ఇలా మార్కెట్ యార్డ్‌లో రైతుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దృశ్యం

ఫార్చునర్ గిఫ్ట్ కార్ ఆరోపణను కొట్టి పడేశారు. అయితే అన్ని మాటలు చెప్పిన ఆమె కుటుంబం అది కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నాలుగు నెలలు గడవకనే మరో తాజా విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటంటే అనంతపురం నగరపాలక సంస్థకు సప్తగిరి బల్లా లాడ్జ్ కు సంబంధించి అక్షరాల రూ, 23,69,834 లక్షలను 2023 నుండి చెల్లించకుండా మొండి బకాయి పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ఆస్తిపన్నులో వడ్డీ 50 శాతం తగ్గింపు ఇచ్చినప్పటికీ కూడా చెల్లించకుండా నగరపాలక అధికారులకు ముప్పు తిప్పలు పెడుతుందని తెలిసింది. అది కూడా నాలుగు అసెస్మెంట్ నెంబర్ల కింద డోర్ నెంబర్ 11/122, అసెస్మెంట్ నెంబర్ 1001003027 కు రూ, 32344, అసెస్మెంట్ నెంబర్ 1001003054 డోర్ నెంబర్ 11/123కీ గాను రూ, 7,40,655 లక్షలు, అసెస్మెంట్ నెంబర్ 1001003294, డోర్ నెంబర్ 11/130కి రూ,



నగరపాలక సంస్థకు రూ,లక్షల్లో పన్ను బకాయి పడ్డ సప్తగిరి బల్లా లాడ్జి ఇదే

15,96,835 లక్షలు చెల్లించాల్సి ఉంది ఇలా ఏకంగా 23.69 లక్షలు మొండి బకాయి ఉంది. ఇంత మొత్తం నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను రూపేనా చెల్లించాల్సి ఉంది మరి, అలాంటి సమయంలో నూతన ఫార్చునర్ కారు లక్షలు పెట్టి ఎలా కొనుగోలు చేసింది అన్నదానిపై కూడా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**నగరం నడిబొడ్డున అంత పెద్ద భవంతికి నో మున్సిపల్ వాటరటా?** అవును మీరు వింటుంది అక్షర సత్యం. సప్తగిరి బల్లా సప్తగిరి సర్కిల్లోని ఆ బహుళ భవంతి లాడ్జ్ కు నగరపాలక నీటి కొళాయి లేదట. అవును మీరు వింటున్నది అక్షర సత్యం. అయితే గతంలో పడిన వాటర్ ట్యాక్స్ మాత్రం అలాగే రూ, లక్షల్లో బకాయి చూపిస్తుంది. మరి ఆ కొళాయి ఎక్కడికి పోయింది.



నగరపాలక సంస్థకు రూ,లక్షల్లో ఆస్తిపన్ను బకాయి పెట్టి ఇదిగో నూతన ఫార్చునర్ ఇటీవల కొనుగోలు

నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు భూతద్దాలు పెట్టిన కనిపించడం లేదట. అందువల్లే ప్రస్తుతం వాటర్ ట్యాప్ కనెక్షన్ కి ట్యాక్స్ వేయడం లేదని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. అదంతా ఓ పెద్ద తతంగం మరో కథనంలో వివరిస్తాము. అయితే నగరపాలక సంస్థకు సంబంధించి బోరు



మార్కెట్ యార్డులో భర్తతో కలిసి ఆకస్మిక తనిఖీ చేస్తూ.. బహిరంగంగా రైతుల నుండి అక్రమ వసూళ్లు చేసే వ్యక్తితో ఇలా మాట్లాడుతూ



భర్తతో కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇలా మార్కెట్లో...

ఉప్పునీరే ఆ లాడ్జి వారు వినియోగిస్తున్నారట. ఇది చెప్పడానికి కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. అయితే ఆ లాడ్జ్ కు సంబంధించిన ట్యాప్ కనెక్షన్ కథ కమానిషాను మనం మరో కథనంలో వివరిస్తాము. ఏదేమైనా అధికార ప్రభుత్వంలో ఉండి అది కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కొలువులో ఉండి ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను చెల్లించకపోవడం




పై నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఓ లెక్క పాలకులకు మరో లెక్కనా తాము పన్నులు చెల్లించకపోతే దబాయించే నగరపాలక అధికారులు,ఇలాంటిపాలకులవిషయంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం ఆస్తి పన్ను ఎగ్గొట్టే ఇలాంటి వారికి పదవులు ఏ విధంగా ఇస్తుందో, వీరు పార్టీని, వరించిన పదవిని ఏ విధంగా అభివృద్ధి వైపు నడిపిస్తారో అన్నదే పెద్ద సందేహంగా అనంత ప్రజానీకం భావిస్తున్నారు.




# మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసు శాఖ పెద్దపీట

సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక సేవలను ఆయన పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్, స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించు కోవాలని సూచించారు. అదేవిధంగా... బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, పోక్సో చట్టం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్, ఓటిపి మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్ల విలువగల సొమ్ము పోగొట్టుకోగా, అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎంత ప్రమాదకరమన్నది అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్ మెసేజ్‌లు, యాప్‌లకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని ఆయన సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళల పట్ల జరిగే నేరాల పరిస్థితిపై గణాంకాలను వెల్లడించారు. 2024తో పోలిస్తే 2025 సంవత్సరంలో "క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్" కేసులు సుమారు 10 శాతం తగ్గినట్లు తెలిపారు. ఇది పోలీసుల కృషితో పాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఫలితమని ఆయన పేర్కొన్నారు గంజాయి, మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగుల గురించి సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు చేరవేయాలన్నారు. కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, అడ్వకేట్ శశికళ, నగరంలోని పలు కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.



# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో గణనీయమైన పురోగతి



- 2025-26 ఆర్థిక సంవత్సరంలో 11,368 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల
- పెండింగ్ కనెక్షన్లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు ▪ ఏపీఎస్పీడీసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్

**అనంతపురం, ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కట్టుబడి ఉందని ఏ.పి. ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్.ఇ.శేషాద్రి శేఖర్ పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో తమ సంస్థ గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు వివిధ నియోజకవర్గాల్లో కొత్త వ్యవసాయ కనెక్షన్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 11,368 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వీటిలో గుంతకల్ నియోజకవర్గం 653,కళ్యాణ దుర్గం 2269,రాప్తాడు 1279,రాయదుర్గం 2740 సింగనమల 1620,తాడిపత్రి 748,ఉరవకొండ 2059 కనెక్షన్ లు విడుదల చేయడం జరిగిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,094 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల కాగా 2024-25లో 1,094 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదలచేయడంజరిగిందనితెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4235 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల కాగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4235 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేయడం జరిగిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11,767 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11,767 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 8,464 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు.వీటి విడుదలకు 3,238 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల అవసరం ఉందన్నారు.నియోజకవర్గాల వారీగా పెండింగ్ కనెక్షన్లు, అవసరమైన డి.టి.ఆర్ లు 8464 అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంరైతులసంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ ను సమృద్ధిగా, నిరంతరాయంగా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీఎస్పీడీసిఎల్ సీఎండీ తేటి శివశంకర్ ల మార్గ దర్శకత్వంలో, రైతులకు అత్యున్నత ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతోందన్నారు. చెల్లింపులు చేసిన అన్ని వ్యవసాయ కనెక్షన్లను ఆరు నెలలలోగా విడుదల చేయడమే లక్ష్యంగాప్రత్యేకకార్యాచరణరూపొందించ బడిందన్నారు. అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు, కేబుల్స్, పోల్స్ వంటి మెటీరియల్స్ ను తక్షణం సమీకరించేందుకు చర్యలు వేగవంతం చేయబడ్డాయని తెలిపారు. సీనియారిటీ ఆధారంగా కనెక్షన్ల విడుదలలో పారదర్శకతను పాటిస్తూ, అన్ని మండల కార్యాలయాల్లో జాబితాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. రైతులు తమ సీనియారిటీని సులభంగా తెలుసుకొని, ఎలాంటి సందేహాలు లేకుండా వ్యవసాయకనెక్షన్లనుపొందే విధంగా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని ఎస్ఈ వివరించారు.

# ఎంఈఓ-1 ఇన్చార్జిగా చిన్నికృష్ణ పదవీ బాధ్యతలు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ-1గా రాజేశ్వరి దేవి ఏప్రిల్ 16 నుంచి మే నెల వరకు సెలవులో ఉన్నందున, జిల్లా డీఈవో ఆదేశాల మేరకు కదిరి ఎంఈఓ-1 గాఉన్నచిన్నికృష్ణసుధర్మవరంఎంఈఓ-1 ఇన్చార్జిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చిన్ని కృష్ణమాట్లాడుతూవిద్యాసమస్యలపై తానుఅం దరికీ అందుబాటులోఉంటానని వారు తెలి పారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలు ఎటువంటిపరిస్థితులలోఅదనపు తరగతులు నిర్వ హించరాదనితెలిపారు.విద్యార్థుల పట్ల తల్లిదం డ్రులు కూడాఎండాకాలమును దృష్టిలోఉంచుకొనితమ పిల్లలనుతమసంరక్షణలోఉంచుకోవాలని తెలిపారు.

# సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా "కిడ్స్ కాన్విక్షన్ ట్రెడిషన్

విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత విజయాలు సాధిస్తారు ఎంఈఓ గోవిందరాజులు, ఎంఈఓ 2 హరికృష్ణ




**బెలుగుప్ప ఏప్రిల్ 22 మనంన్యూస్ :** విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని మండల విద్యాశాఖ అధికారులు గోవిందరాజులు, హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయఅవార్డుగ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన "కిడ్స్ కాన్వకేషన్ ట్రెడిషన్ "కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పని చేస్తున్నారని, మంచి విద్యను అందించడంతోపాటు అనేక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో పరీక్షలలోనే కాకుండా ఏ విషయంలోనైనా కచ్చితంగా మెరుగైన ఫలితాలుసాధిస్తారన్నారు.పాఠశాల యాజ మాన్యం గత 10 సంవత్సరాలుగా సమ్మేటివ్ అసెస్మెంట్ -2లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్, సిల్వర్, బ్రాస్ మెడల్స్తో ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు.విద్యార్థులు వేసవి సెలవులనువృధాచేయకుండా డ్రాయింగ్,హ్యాండ్ రైటింగ్, నీతి కథలను చదువుట, చెస్, క్యారం వంటి క్రీడలను నేర్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎల్ కేజీ నుండి 7వ తరగతి వరకు యస్ ఏ- 2 లో మొదటి ద్వితీయ తృతీయ ర్యాం కులు సాధించినవిద్యార్థులనుముఖ్యఅతిథులుమెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ వేసి యూనివర్సిటీ లెవెల్లో, గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గోవిం దరాజులు, హరికృష్ణ, కరస్పాండెంట్మారెన్న,పాఠశాలడైరెక్టర్లు నాగభూషణ, చిన్న తిప్పయ్య, అర్చకులు రాంబాబు స్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, మమత, నాగవేణి, ఎర్రిస్వామి, నవీన,శైలజ, మాలశ్రీ, శిరీష, అంజలి, దివ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గౌడనకుంట శ్రీ కొల్లాపురద మహాలక్ష్మీదేవి హారతి ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

- ఘన స్వాగతం పలికిన మాజీ సర్పంచు టిడిపి నాయకుడు విశ్వేశ్వర కుటుంబం



**అమరాపురం,ఏప్రిల్ 22,మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ, గౌడనకుంట గ్రామంలో జరిగిన శ్రీ కొల్లాపురద మహాలక్ష్మీదేవి హారతి ఉత్సవంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యులు డాక్టర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.తమ్మడేపల్లి మాజీ సర్పంచ్,తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎచ్. విశ్వేశ్వర కుటుంబం ఆహ్వానం మేరకు వారి నివాసంలో ఏర్పాటు చేసిన అమ్మవారి హారతి ఉత్సవం విందు భోజనంనకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,కుటుంబ సభ్యులు మాజీఎమ్మెల్యేకుఘనస్వాగతం పలికి ఆహ్వానించారు.కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలుతెలియజేశారు.తమఆహ్వానం మన్నించి తమ నివాసంలో ఏర్పాటు చేసిన విందుభోజనం కార్యక్రమానికిహాజరైనమాజీఎమ్మెల్యే తిప్పేస్వామికి టిడిపి నాయకుడు విశ్వేశ్వర కుటుంబ సభ్యులు శాలువాకప్పి,పూలహారంవేసిఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నియోజక వర్గంలోని వైసిపి నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# 26న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 16వ వార్షికోత్సవం గోపుర మహా సంప్రోక్షణ



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** ఇదేనెల 26న ఆదివారం మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం 16వ వార్షికోత్సవశీ,గోపుర మహా సంప్రక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దేవాలయం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.మన మడకశిరలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం విజయవంతంగా 16 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా ఆలయంలో "షోడశ వార్షికోత్సవం", నూతనంగా నిర్మించిన "72 అడుగుల గోపుర మహా సంప్రోక్షణ" వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.25న శనివారం సర్వ దేవత ఆవాహన , పూజలు, 12 గంటల పాటు అఖండ సాయి సంకీర్తన సేవ. 26న ఆదివారందొడ్డేరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పరమహంస శ్రీ సత్ ఉపాసి మహారాజ్ (అప్పాజీ) వారి దివ్య ఆశీస్సులతో మహా సంప్రోక్షణ, మహా యాగం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.కావునభక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ మహా పుణ్య కార్యక్రమంలో పాల్గొని శ్రీ షిర్డీ సాయినాథుని కృపా కటాక్షాలు పొందవలసిందిగా వారు కోరారు.



# డివైడర్ను ఢీకొని బోల్తాపడ్డ సిమెంట్ లారీ

- తప్పిన ఘోర ప్రమాదం



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర పట్టణ పరిధిలోని పావగడ ప్రధాన రహదారిలో బుధవారం పావగడ నుండి మడకశిర వైపు వస్తున్న ఓ సిమెంటు లారీ డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు.అదృష్ట వశాత్తు పెద్ద ప్రమాదం నుంచి బయట పడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వడదెబ్బ పై అవగాహన సదస్సు

**బెలుగుప్ప ఏప్రిల్ 22 మనంన్యూస్ :** నరసాపురం, గొల్లదొడ్డి గ్రామములో శ్రీరాంగాపురం ప్రాథమిక వైద్యాధికారి ఋషికేష్ ఆదేశాల మేరకు జడ్.పి. హెచ్.ఎస్, ఎంపీపీ స్కూల్, గొల్లదొడ్డి ఎంపీపీ ఎస్ స్కూల్ నందు వడ దెబ్బ పైన వడ దెబ్బ తగిలితే నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకొని ఇంటివద్ద చల్లని ప్రదేశం లో రెస్ట్ తీసుకోవాలని అలాగే తలకు రుమాలు టోపీ గొడుగు మరియు వదులుగా ఉన్నటువంటి నూలుదుస్తులు వంటివివాడటం అలవాటుచేసుకోవాలని చూచించటం అలాగే ఓఆర్ఎస్ ద్రావణంకొబ్బరి నీళ్లు మజ్జిగ వంటివి పుచ్చకాయ తాటి ముంజలు వంటివి శరీర వేడి ని తగ్గించు నని చూచించటం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ఎండలో తిరగడం మానుకొని వడ దెబ్బ తగలకుండా రక్షణ పొందాలని ఎమ్ ల్ హెచ్ పి మేరి అవగానా కల్పించారుకార్యక్రమంలో,ఉపాధ్యాయ బృందం,ఆశకార్యకర్తలక్ష్మి పాల్గొన్నారు



# ఈనెల 26న ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు...



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం ధర్మవరం తాలూకా కార్యవర్గం యొక్క పదవీకాలం ఏప్రిల్2026 కు ముగియనున్నందున, నూతన కార్యవర్గం ఎన్నుకొనుటకు ఏప్రిల్ 26వ తేదీ ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు ఆర్ అండ్ బి బంగ్లా యందు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల కార్యక్రమం నందు ధర్మవరం తాలూకా నందు పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అందరూ కూడా పాల్గొనవలెనని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల అధికారిగా రామాంజనేయులు యాదవ్ కార్యదర్శి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, సహాయ ఎన్నికల అధికారిగా రవి ఉపాధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గం పుట్టపర్తి, ఎన్నికల పరిశీలకులుగా ముషల్ రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గం పుట్టపర్తి వారు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున ఈ ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఘనంగా యువనేత ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు

వైస్ ఎంపీపీ దేవా



**కూడేరు ఏప్రిల్ 22 మనంన్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహము ముందర, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు, యువ నేత రాయలసీమ విద్యార్థి విభాగం జోనల్ అధ్యక్షుడు వై ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దేవా, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామదుర్గం కిష్టప్ప, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ ధనంజయ, ఎస్సీ సెల్ నాయకులు మీనుగా సంగప్ప, దేవరాజు,కోఆప్షన్‌నెంబర్‌సర్దార్‌వలి,మండల యువజన విభాగం అధ్యక్షుడు ఇప్పేరుకేశన్న, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాస్ నాయుడు, నాగిరెడ్డిపల్లి పుల్లన్న, వివిధ గ్రామాల నుండి వైసీపీ శ్రేణులుతదితరులుపాల్గొన్నారు..

# మాదకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22 మనంన్యూస్** : మాదకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్ ఓంప్రసాద్ తెలిపారు. స్థానిక మున్సిపల్ బాలుర పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ మాదకద్రవ్యాల నిర్మూలనకై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయ్ కలాం తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు 1000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించి వివిధ యూనివర్సిటీలలో మరియు కళాశాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ప్రతినిధి ఓం ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు జరిగిన నష్టానికి దిక్కెవరు



**పెద్దవడుగూరు ఏప్రిల్ 22 మనం న్యూస్ :** న్యాయానికి మద్దతుగా పెద్దవడుగూరు లో జరిగిన రైతుల సంఘీభావ ర్యాలీ కి రైతుల పెద్దఎత్తున పాల్గొని నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని తహసిల్దార్ ఉషారానికి వినతి పత్రం అందజేశారు. రైతుల ర్యాలీకి తెలుగుదేశం పార్టీజిల్లా నాయకుడు, ప్రముఖ సమాజ సేవకుడు, ఆపద్బాంధవుడు, పేదలపాలిటదేవుడిగా పేరుపొందిన చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి రైతులతో పాటు ర్యాలీలో పాల్గొని తహసిల్దార్ ఉషారాణికి రైతులు ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజు, మండల కన్వీనర్ కాసేపల్లి పామిరెడ్డి నాగేశ్వరెడ్డి, ఆరెకటిక చైర్మన్ హరి, అవులంపల్లి కేశవరెడ్డి, కొండూరు కేశవరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



- గడ్డివాములకు నిప్పంటించిన ఘటనలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
- తహసిల్దార్ ఉషారాణికి వినతిపత్రం అందించిన రైతులు
- రైతుల ర్యాలీకి సంఘీభావంతెలిపిన చిన్న వడుగూరు దివాకర్ రెడ్డి

# శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే'



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 22 మనంన్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఉత్సాహం మధ్య సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలవిద్యాధికారి ప్రసూన్ కుమార్ నాయుడు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ప్రాథమిక విద్య పూర్తి చేసుకొని పై తరగతులకు వెళ్లడం అనేది ఒక కీలకమైన మైలురాయి, చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు ,ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయంఅనితెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్నారి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి పట్టాలు అందుకుంటున్న దృశ్యం తల్లిదండ్రులను ఎంతగానో అలరించింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర పాఠశాల అధ్యాపక బృందము, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

- భక్తి శ్రద్దలతో ఘనంగా నగర సంకీర్తన



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామివారికి బుధవారం ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధి కమిటి నిర్వాహకులు తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యంసమర్పించి,మహామంగళ హారతి నిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు .అదేవిదంగా స్వామి వారి ఉత్సవ మూర్తిని పల్లకిలో కూర్చుండ బెట్టి అయ్యప్ప భక్తులు భక్తి శ్రద్దలతో పట్టణంలో చేపట్టిన నగరసంకీర్తనకార్యక్రమం భక్తులనుఎంతగానోఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి నిర్వాహకులు,అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## సబ్ జూనియర్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22, మనంన్యూస్** : ఏప్రిల్ 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో జరుగనున్న జాతీయస్థాయి అస్మిత సబ్ జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయిజిల్లా ధర్మవరంకు చెందిన మధురిమాబాయి,వైష్ణవి,దివ్య, హర్షిత,శివగంగఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి. సూర్యప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర జట్టుకు ధర్మవరంకు చెందిన సాయికుమార్ కోచ్ వ్యవహరించనున్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీశ్రీనివాసులు,వైస్‌ప్రెసిడెంట్‌ఉడుములరామచంద్ర,గౌరీప్రసాద్, మహమ్మద్,అస్లాం,ఊకారాఘవేంద్ర,ట్రెజరర్‌అంజన్న,జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,జెన్నేచంద్రశేఖర్,డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయిజిల్లాహాకీకోచ్‌హస్సేన్‌అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసారు.

# శ్రీ కొల్లాపురద మహాలక్ష్మీదేవి జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**అమరాపురం,ఏప్రిల్ 22,మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ గౌడనకుంట గ్రామంలో జరిగిన శ్రీ కొల్లాపురద మహా మహాలక్ష్మీదేవి పెద్ద జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నతో పాటు తనయుడు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు డాక్టర్ సునీల్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ నివాసంలో ఏర్పాటు చేసిన అమ్మవారి హారతి మహోత్సవంలో భాగంగా విందు భోజనంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలుతెలియజేసారు. తమ ఆహ్వానం మన్నించి అమ్మవారి పెద్ద జాతర మహోత్సవంలో భాగంగా తమ నివాసంనకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న,తనయుడు సునీల్ కుమార్ తదితరులకు ఉగ్రనరసింహకుటుంబసభ్యులుశాలువాకప్పి పూలమాలవేసి ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ కుంచిటి వక్కలిగ అధ్యక్షుడు బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయ,పుల్లీకుంటమాజీడీలర్ జయరామప్ప,నాయకులుహేమావతి ఉప్పర రంగప్ప,ఆటో కెంచప్ప,విరుప సముద్రం ప్రకాష్, పాల్గొన్నారు.



# సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న కళాశాల విద్యార్థులు

పర్యవేక్షించిన ఆర్ఐఓ వెంకటరమణ నాయక్



**అనంతపురం, ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** భారతదేశ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమంలో పాల్గొనబోతున్న ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసుకోవచ్చు. ఇందులోభాగంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు ప్రత్యేక వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవడం, తమ పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరచడం చేశారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు పెద్దఎత్తున స్వీయ గణన చేసుకునేలా ఆర్ఐఓ వెంకట రమణ నాయక్ చర్యలు తీసుకుని పర్యవేక్షణ చేశారు. ఆర్ఐఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు స్వీయ గణన చేసుకున్నారు. మొట్టమొదటి సారిగా సెన్సస్ 2027 కార్యక్రమంలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా, సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చు.

# ఆదిశంకరాచార్యుల జయంతి

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజారి ధనుంజయఆచారి ఆధ్వర్యంలో శంకరాచార్యులకు ప్రత్యేక చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పూజారి ధనుంజయఆచారి మాట్లాడుతూ శంకరాచార్యులు జీవించింది 32 ఏళ్లు మాత్రమే అయినా విశ్వగురువుగా ఖ్యాతి పొందారన్నారు. మహనీయుడు నడిచే దైవం ఆదిశంకరాచార్యులన్నారు. తన బోధనలతో అశేష జనవాళిని ఆధ్యాత్మికంగా జాగృతం చేసి, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన జగద్గురువులు ఆదిశంకరాచార్యులన్నారు.



# ధర్మవరం డి2 సెక్షన్ ఇన్చార్జి ఏఈగా రామాంజనేయులు బాధ్యతలు

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 22 మనంన్యూస్:** ధర్మవరం డి2 సెక్షన్ ఇన్చార్జి ఏఈగా చెన్నై కొత్తపల్లి ఏఈ రామాంజనేయులు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆయనను డి 1 సెక్షన్ ఏఈలు నాగభూషణం, కనగానపల్లి మండల ఏఈ కొండారెడ్డి, ఉద్యోగులు సిబ్బంది కలిసి పుష్పగుచ్చం అందజేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఇన్చార్జి ఏఈ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఒలంపియాడ్ లో అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా



**అనంతపురం, ఏప్రిల్ 22, మనంన్యూస్ :** అనంతపురం జోన్ కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు ఐఎన్టిఎస్ఓ ఫైనల్ లెవెల్ ఒలంపియాడ్ పోటీలలో 13 గ్రాండ్ ప్రైజులతో రాష్ట్రస్థాయిలోనే అగ్రస్థానం ఆక్రమించారని అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ఐఎన్ టిఎస్ఓ తుది లెవెల్ ఫలితాలలో గ్రాండ్ ప్రైజ్ కింద 13 మంది విద్యార్థులకు లాప్ టాప్ లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ల్యాప్ ట్యాపులను అందుకున్న విద్యార్థులు వరుసగా కమ్మ భవన్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి రఘువీర్, కోర్టు రోడ్డు శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి వైష్ణవి, కక్కలపల్లి దగ్గర ఉన్న శ్రీ చైతన్య బాలుర పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి నవనీత్, హౌసింగ్ బోర్డు శ్రీ చైతన్య బాలికల పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి జోష్ణవి, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి జోష్మిత, సీబీఎస్ఈ పాముదాయ్ బ్రాంచ్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఉదయ్ కుమార్ మరియు మూడవ తరగతి విద్యార్థి రిత్విక్, తాడిపత్రి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి హిరణ్యకృతి, హిందూపురం శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి మోక్షజ్ఞ, కళ్యాణదుర్గం శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి దర్శన్, గుంతకల్ శ్రీ చైతన్య పాఠశాల ఒకటవ బ్రాంచ్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కార్తీక్, గుంతకల్లు శ్రీ చైతన్య పాఠశాల రెండవ బ్రాంచ్ కు చెందిన 8వ తరగతి విద్యార్థి హ్రిత్విక్ సరోజ్, గుంతకల్లు శ్రీ చైతన్య పాఠశాల మూడవ బ్రాంచ్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ప్రియాంషా సత్య ప్రజ్ఞ బెహరా ఉన్నారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ రూపొందించిన పటిష్టమైన పాఠ్యప్రణాళిక, అత్యంత నిష్ణాతులైన మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం, ఇంతటి అత్యద్భుతమైన విజయం సాధ్యమైనదని అన్నారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకుప్రత్యేకధన్యవాదాలు తెలియజేస్తూ, బహుమతులు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ప్రిన్సిపల్స్,అకడమిక్కోఆర్డినేటర్లు, అకడమిక్ డీన్లు, ఇన్చార్జిలు, ప్రైమరీ ఇన్చార్జులు, ఒలంపియాడ్ పరీక్షల ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి విజనరీలా పనిచేయాలి

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం ఏప్రిల్ 22 మనం న్యూస్ :** ప్రజల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, అందుకోసం ప్రతి అధికారి ఒక విజనరీలా (దూరదృష్టితో) పనిచేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన "స్వర్ణ రాయదుర్గం విజన్ 2047"ఎం యాక్షన్ ప్లాన్ గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం కేవలం వర్తమానం గురించి కాకుండా, రాబోయే పాతికేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉండాలో ఆలోచించాలని సూచించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా ఏయే రంగాల్లో ఎలాంటి పురోగతి సాధించాలో స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే లక్ష్యాలను చేరుకోగలమన్నారు. భవిష్యత్తు అవసరాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించుకుని, వాటి సాధనకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా గుర్తింపు పొందాలంటే ఇలాంటి పక్కా ప్రణాళికలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రాలలోనూ లేవని, పేదరికం లేని సమాజం ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని వివరించారు. అయితే, కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా అభివృద్ధిలోనూ సమతుల్యత పాటించినప్పుడే సమగ్ర లక్ష్యాలను సాధించగలమన్నారు. వివిధ పథకాల ద్వారా అందుతున్న నిధులను, మన ప్రయత్నం ద్వారా నియోజకవర్గానికి తీసుకొచ్చే అదనపు నిధులను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా ప్రతి శాఖ సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గం 32వ స్థానంలో ఉందని, దీనిని కనీసం 10వ స్థానంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి శాఖాధికారి తమ పరిధిలో ఏం చేయాలి? ఎక్కడ వెనుకబాటు ఉంది? దానిని ఎలా అధిగమించాలి? అనే విషయాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం వల్ల లక్ష్య సాధన కష్టతరమవుతోందని, దానిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల సమస్యలు తీరుస్తారనే నమ్మకంతో తమను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని, అదే విధంగా బాధ్యతాయుతంగా పనిచేస్తారనే నమ్మకంతో ప్రభుత్వం అధికారులను నియమించిందని గుర్తు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారంతోనే 'అభివృద్ధి చెందిన రాయదుర్గం' సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఉజ్వల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలని కాలవ శ్రీనివాసులుకోరారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్వోలు,ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూ స్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# పేద మహిళ శవానికి స్థలం కరవు.. నీటి గుంతలోనే పూడ్చివేత

- ధర్మవరం హిందూ స్మశాన వాటికలో దారుణం



**ధర్మవరం. ఏప్రిల్ 22 మనం న్యూస్ :** మనిషి కాలం తీరి చనిపోతే శవాన్ని పూడ్చడానికి స్థలం లేకుండా పోయింది. పట్టణానికంతా కలిపి హిందూ స్మశాన వాటిక ఒకటి మాత్రమే ఉంది. పట్టణంలో ఎవరు, ఎక్కడ చనిపోయినా హిందూ స్మశాన వాటికలోనే పూడ్చాలి. దశాబ్దాలు గడిచినా మరో స్మశాన వాటిక లేకపోవడంతో గత్యంతరం లేక ఒకే ఒక హిందూ స్మశాన వాటికలో పూడుస్తున్నారు.రోజు రోజుకూ మరణాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఉన్న స్మశాన వాటిక ఇరుకై పోయింది.శవాన్ని పూడ్చినా చోటనే మరో శవాన్ని పూడుస్తున్నారు. సమాధుల సంఖ్య పెరగడంతో ఆరడుగుల ఖాళీ స్థలం కరవైంది. మనిషి శవాన్ని పూడ్చడానికి ఆరడుగుల జాగా కూడా కరవైందా? అంటే ఇది నిజమనే చెప్పాలి. ఇందుకు నిదర్శనం పట్టణ హిందూ స్మశాన వాటికలో బుధవారం ఓ నిరుపేద మహిళ శవానికి అవమానం జరిగింది. పట్టణ శివార్లలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన అశ్విని కి ఇద్దరు కుమారులున్నారు. భర్త శేష పెయింటింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అతడి భార్య అశ్విని తన నివాసంలోనే తనువు చాలించింది. అశ్విని మృతదేహాన్ని పట్టణంలోని హిందూ స్మశాన వాటిక లో దహన సంస్కారాల నిమిత్తం తీసుకెళ్లారు. తీరా అక్కడికి చేరుకున్నాక మృతురాలి కుటుంబీకులకు చేదు అనుభవం ఎదురైంది. మృతదేహాన్ని పూడ్చడం కోసం వచ్చిన వారికి మృతురాలి కోసం తవ్విన గుంత పూర్తిగా చెత్తతో నిండిపోవడమే కాక గుంత నిండా నీరు నిలిచి ఉన్న పరిస్థితి ఆగుపడింది.ఇది గమనించిన మృతురాలి కుటుంబీకులు,బంధువులు ధర్మవరం మునిసిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి విషయం చెప్పారు.అంతేకాక అక్కడున్న స్మశాన వాటిక నిర్వాహకులు వెంకటేష్, రాములను తమ పరిస్థితి ఏమిటని నిలదీసారు. పూడ్చడానికి వేరొక చోట స్థలం లేదని, ఉన్నది ఇది ఈ చోటు ఒకటేనని స్మశాన నిర్వాహకులు తెలియజేయడంతో గత్యంతరం లేక చెత్త కుప్పల మధ్య నీటి గుంతలోనే మృతదేహాన్నిపూడ్చివేశారు.శవానికి అంత్యక్రియలు కూడా సంతృప్తికరంగా జరుగక పోవడంతో మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చలేక పోయామని కుటుంబీకులు, బంధుమిత్రులు వాపోయారు.



## రైతు ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలి

జిల్లాలో వ్యవసాయ అనుబంధరంగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా పశుసంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి రైతుల ఆదాయం పెంచేలా చూడాలన్నారు.ఎరువుల విక్రయాలు ధరలపై అధికారులుతరచూపర్యవేక్షించాలని అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సిసిఆర్సి కార్డ్స్ పొందిన కౌలు రైతులకు 2026-27 సంవత్సరంనకు సంబంధించిపంట ఋణాలను ఇచ్చే విధంగా అన్ని బ్యాంక్ శాఖలు చర్యలుతీసుకోవాలని ఎల్ డి యం ను ఆదేశించడం సూచించారు. జిల్లాలో సాగుతున్న పంటల అనుగుణంగా మాత్రమే ఎరువులువాడేవిధంగాచర్యలు తీసుకోవాలని అవసరం మేరకు పంటల విధానాన్నిమార్పు చేసి అధికారం వచ్చే దిశగా జిల్లా వ్యవసాయ అధికారి కృషి చేయాలని ఆదేశించారు.అలాగే జిల్లాలోపి ఎం.డి.ఎస్.మరియు ఆఫ్ మూన్ మోడల్ పద్ధతిలో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా ప్రణాళికలు తయారు చేసి వ్యవసాయ శాఖ,ఉద్యానవన అధికారులు మరియు ఏపీ సీయన్ ఎఫ్ అధికారులు సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.దీని ద్వారా రాబోయే రోజుల్లో కరవువలనరైతులునష్టపోకుండా దిగుబడి సాధించడానికి అవకాశం ఉందని అలాగే జల ధార జల హారతి కింద చేపట్టే పనులద్వారాభూగర్భజలాలు పెరిగిన చోట అధిక నీటిని వినియోగించే వరి మరియు మొక్కజొన్న పంటలు బదులుగా ఉద్యానవన పంటలు డ్రిప్ కింద సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో డ్రిప్పు కింద అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసే విధంగా రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేసుకుని వాటిని ఏపీఎంఐపీ ద్వారా అమలు చేయాలని సూచించారు. ఫర్టిగేషన్ విధానం ద్వారా అధిక దిగుబడి పొందడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విధానాన్ని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.జిల్లా లో అన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన విధానాలపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా జిల్లాలో అందరూ రైతులు కు చేరే విధంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ వారు ప్రణాళికలు తయారు చేసి వాటిని అమలు పరచవలసిందిగా పేర్కొన్నారు. అలాగే నూతన సాంకేతిక విధానాలను అగ్రి స్టార్టప్ కంపెనీలను గుర్తించి వాటి యొక్క మోడల్ ను పరీక్షించి అలాగే వాటి సర్టిఫికేషన్ చేయించి రైతులలో తీసుకుని పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మార్కెట్ ధరకే పశుసంవర్ధక శాఖ వారు మరియు సహకార సంఘం వారు కలిసి ఏడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద పాల దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా పాడి పశువులు పాల దిగుబడి పెరగడానికి అవకాశం ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకొని మిగిలిన మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా జెడి పశుసంవర్ధక శాఖ సూచించారు. మార్కెటింగ్ శాఖ పరిధిలో ఉన్నటువంటి గోడౌన్లను అవసరం ఉన్న వారికి ఉపయోగించే విధంగా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఉత్తమ మార్కెట్ విధానాలను అనుసరించాలని, పంటల వారీగా వస్తున్న ఆదాయాన్ని మరింతగా పరిశీలించాలని ఆదేశించారు.సెరికల్చర్ యందు సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6000 ఎకరాలలో ఏపీ సీఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారికి ఆదేశించారు. జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం అవ్వడానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో కృషిచేసి వాటినిబలోపేతంచేయవలసిందిగాతెలిపారు.ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి కుమార్, ఉద్యానవన అధికారి పద్మలత , పి.డి.ఆత్మ, నారాయణ నాయక్, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రేణుక , డిఆర్ డి ఏ అడిషనల్ పి.డి. రాధా రాణి, డ్వామా పి. డి. సలీం భాష కో-ఆపరేటివ్ అధికారి అరుణ కుమారి, నాబార్డ్ మేనేజర్ అనురాధఎఫ్.పి.ఓ.సభ్యులు,వివిధఅగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అనంతలో హనీట్రాప్ కలకలం..!

**రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులే టార్గెట్**

**అనంతపురం ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో హాని ట్రాప్ కలకలం మొదలైంది.ఐదుగురు మహిళలతో సహా 8 మంది ముఠాగా ఏర్పడి హనీట్రాప్ కు పాల్పడుతున్నారు. రాజకీయ పార్టీల నేతలు, వ్యాపార వేత్తలు, ప్రముఖులే వీరి టార్గెట్.ముందుగా ఫోన్ లో పరిచయం చేసుకునిఇంటికిపిలిపించిమోసాలకుపాల్పడుతున్నారు.ముందుగా బాధితుడిని బెదిరించి, దుస్తులు లేకుండా చేసి ఫోటోలు, వీడియోలు తీసి కుటుంబ సభ్యులకు వీడియోలు పంపుతామని బెదిరించి డబ్బు వసూలు చేస్తున్నారు.ఓ బాధితుడి ఫిర్యాదుతో హనీట్రాప్ ముఠా ఆగడాలు వెలుగులోకి వస్తున్నాయి.

## ఖర్గే వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్**



**గోరంట్ల, ఏప్రిల్ 22మనం న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ ని "ఉగ్రవాది"గా ప్రస్తావించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జీఎం శేఖర్ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయులకు నాయకత్వం వహిస్తున్న ప్రధాని పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక ధోరణికి నిదర్శనమని విమర్శించారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ లాభాలకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకుల గత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, రాహుల్ గాంధీ మసూద్ అజహర్‌ను "మసూద్ అజహర్ జీ"గా సంబోధించడం, దిగ్విజయ్ సింగ్ హాఫీజ్ సయ్యద్‌ను గౌరవ వాచకాలతో ప్రస్తావించడం వంటి ఉదాహరణలు దేశ ప్రజలు మర్చిపోలేదన్నారు. పార్లమెంటుపై దాడి కేసులో దోషిగా తేలిన అఫ్జల్ గురును కూడా కొందరు కాంగ్రెస్ నాయకులుప్రశంసించడంప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.అలాగే ప్రపంచ ఉగ్రవాదిగా పేరుగాంచిన ఒసామా బిన్ లాడెన్‌ను గౌరవవాచకాలతోసంబోధించడం వంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ అసలు స్వభావాన్ని బయటపెడుతున్నాయనివిమర్శించారు."ఇండియన్ ముజాహిదీన్" వంటి సంస్థలపై కూడా కాంగ్రెస్ నాయకుల వైఖరి అనుమానాస్పదంగా ఉందని అన్నారు.దేశం కోసం పనిచేస్తున్న నాయకులను విమర్శించే ముందు, ఉగ్రవాదులపై కాంగ్రెస్ నాయకులు ప్రదర్శించిన వైఖరిపై సమాధానం చెప్పాలని గోరంట్ల మోహన్ శేఖర్ డిమాండ్ చేశారు. ఇలాంటి చౌకబారు వ్యాఖ్యల వల్లే దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాభిమానం కోల్పోయిందని విమర్శించారు.ఖర్గే చేసిన వ్యాఖ్యలకు వెంటనే దేశ ప్రజలకు మరియు ప్రధాని నరేంద్ర మోదీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ తరపున ఆయన స్పష్టం చేశారు.

## అమ్మ అనాథ ఆశ్రమానికి విరాళం



**సేవా కార్యక్రమాలకు ప్రజల మద్దతు..**

**గోరంట్ల, ఏప్రిల్ 22 మనం న్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో సాగుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజు స్వామి నాయకత్వంలో నిర్వహిస్తున్న సేవలు స్థానికంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి.ప్రతినెల ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ట్రస్ట్ సామాజిక బాధ్యతను చాటుతోంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయి.ఈ క్రమంలో అనాథ పిల్లలు, వృద్ధులకు ఆశ్రయం కల్పించాలనే లక్ష్యంతో గుమ్మయ్యగారి పల్లికి సమీపంలో "అమ్మ అనాథ ఆశ్రమం" నిర్మాణాన్ని ట్రస్ట్ ప్రారంభించింది. ఈ ఆశ్రమం ద్వారా నిరాశ్రయులకు భరోసా కల్పించాలనే సంకల్పంతో కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి.ఆశ్రమ అభివృద్ధికి మద్దతుగా గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన గంగులమ్మ, వెంకట్రామప్ప,ఉషా-రఘు దంపతులు రూ .25,000 విరాళాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజు స్వామికి అందజేశారు. వారి సేవాభావాన్నిట్రస్ట్‌సభ్యులుఅభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ, సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల సహకారంతో ఆశ్రమ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అనాథలకు సురక్షిత వాతావరణం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, రామ్మోహన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలకు ప్రజలు మరింతగా ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ

**కదిరి రూరల్ ఏప్రిల్ 22 మనం న్యూస్:** కదిరిమండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రంలోని కదిరి మండల ఆర్ఎస్కే సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ఆధ్వర్యంలోశిక్షణకార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవో శ్రీహరి నాయక్ హాజరు కావడం జరిగినది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎండిఎస్ పద్ధతి ద్వారా పశువులకు మేత .పాల ఉత్పత్తి పెరుగుదల. నేల ఆరోగ్యం మొదలగు వానపాములు పెరుగుదల బాయోమాస్ వృద్ధి వంటి ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ వన్ క్యాడర్ భాస్కర్ నాయుడు ఆఫ్ మూన్ మోడల్ పై వివరించడం జరిగిందన్నారు.వర్షాధార ప్రాంతాలలో అర్ధచంద్రాకార మట్టికట్టల ద్వారా నీటి నిల్వ, నేల సంరక్షణ సాధ్యమవుతుం దని తెలిపారు .పిల్లటైజేషన్ విధానం పై ఎల్ వన్ క్యాడర్ రామానుజులు ప్రదర్శన నిర్వహించి విత్తనాలను బీజామృతంతో బంక మట్టి ఘనజీవంతం బూడిదతో శుద్ధి చేసి నీడలో ఆరబెట్టి ఎత్తుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా విత్తనాలు ఆరు నెలల వరకు సజీవంగా ఉండి తగిన వర్షం పడగానే మొలకెత్తుతాయని వివరించడం జరిగినది. అలాగే ఘనజీవాంశం ద్రవదివామృతం ఇన్పుట్స్ పై అవగాహన కల్పించడం జరిగినది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని అధికారులు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ తో పాటు ఏ ఈ ఓ లు లావణ్య ప్రశాంతి ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది మరియు ఆర్ఎస్కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పెద్దవడుగూరు ఎస్ఐని సిబ్బందినీ సస్పెండ్,చేయాలి

**విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్..**



**కూడేరు ఏప్రిల్ 22(మనం న్యూస్) :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ఒక దళితుడిపై ఎస్సై వారిసిబ్బంది దాడి చేయడానికి ఆయన కూడేరులో విలేకరుల సమావేశంలో ఖండించారు.విచక్షణ రహితంగ దారుణంగ పబ్లిక్ లోకాళ్ల పైన తొక్కుతు అరికాళ్ళ పైన కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య అని ఇది కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంగనే అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని దళితుడిపై దాడి చేసిన ఎస్ఐని ఆయన సిబ్బందినీ విధులు నుంచి పూర్తిగ డిస్మిస్ చేయాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు.గడ్డివాములు తగలబెట్టిన వ్యక్తి తప్పుచేసినాడు అని తేలితే పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచాలని అలా కాకుండ ఆయనకు అనుకూలంగ ఉన్న కొంతమంది గ్రామస్తులతో ఎస్ఐ తన సిబ్బంది దళితుడనే ఒకే ఒక్క బలమైన కారణంతో కాళ్లతో తన్నుతూ కర్రలతోకొట్టుతూ విచక్షణ రహితంగా వారి ముందు దాడి చేయడం ఇది సరైనది కాదని ఇది ముమ్మాటికి దళితులను అణచివేసే కుట్రలో భాగమేనని ఇది మానవ హక్కుల ఉల్లంగా కిందకే వస్తుందని కావున తక్షణమే ఎస్సై తన సిబ్బందిని విధుల నుండి డిస్మిస్ చేయాలని ఆయన డిమాండ్, చేశారు అంతకుముందు గ్రామస్తులు కూడ కొంత మంది ఉద్దేశ పూర్వకంగ దళితున్ని తరుముకుంటూ కొట్టినటువంటి వారిపైన ఎలాంటి కేసు నమోదుచేయకుండ కేవలం దళితుడనే కారణంతో ప్రజలందరి సమక్షంలో కొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.చట్టాన్ని చేతిలోకి తీసుకొని తప్పు చేసిన ఎస్ఐకి వారి సిబ్బందికి వత్తాసు పలుకుతున్న కొంత మందిపై పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దళితుడి పైన దాడికి తెగబడిన కొంత మంది గ్రామస్తులపైన అలాగే చట్టాన్నిచేతులకుతీసుకొనిదళితుడిని ఉద్దేశపూర్వకంగ చితకబాది దాడి చేసిన ఎస్సైని సిబ్బందిని అలాగేసోషల్‌మీడియాలోఎస్ఐకి వత్తాసు పలుకుతున్న కొంత మంది వ్యక్తులని అలాగే ప్రత్యక్షంగ ఎస్సైకి వత్తాసుపలుకుతున్న వారిని వెంటనే శిక్షించాలనిడిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులుచర్యలు చేపట్టకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లోకేష్ దృష్టికి తీసుకెళామని ఆయన ఈసందర్భంగాతెలియజేశారు.

## అగళి ఎస్ఐగా రంగుడు యాదవ్



**ఆగళి,ఏప్రిల్ 22,మనంన్యూస్:** అగళి నూతన ఎస్ఐగా రంగుడు యాదవ్ తన పదవి బాధ్యతలను చేపట్టారు.స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.ఒక్కొక్కరే పరిచయం చేసుకున్నారు.ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అగళి మండలంలో పేకాట,మట్కా, కర్నాటక అక్రమ మద్యం అమ్మకాలు నివారణ, ఇసుక మాపియా తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకుగట్టి చర్యలు చేపట్టనున్నట్లు అయన వెల్లడించారు. శాంతిభద్రతలు పరిరక్షణకుప్రజాప్రతినిధులు,అన్నిరాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మండల ప్రజలు తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాల్సిందిగా ఎస్ఐ రంగుడు యాదవ్ కోరారు.ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శోభరాణి మెడికల్ లీవ్ లో వెళ్లడంతో,ఆమె స్థానంలో పరిగిలో విధులు నిర్వహిస్తున్న రంగుడు యాదవ్ బదలిపై అగళి రావడం జరిగింది.

## జగన్‌ను కలిసిన వర్దిరెడ్డి చంద్రశేఖరరెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 22 మనంన్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎసఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పులివెందులలోని ఆయన స్వగృహంలో బుధవారం రాప్తాడు నియోజకవర్గం ప్రసన్నాయపల్లికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వర్దిరెడ్డి చంద్రశేఖరరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

## పెళ్ళి కానుక 45,999 అందించిన దివాకర్ రెడ్డి



**పెద్దవడుగూరు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** పెద్దవడుగూరు మండలం చిన్నవడుగూరు గ్రామంలో మద్దిలేటి గారి వెంకటేష్ కూతురి వివాహ వేడుకకు బుధవారం చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెళ్లి కానుక 45,999 రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి గతంలో ప్రకటించిన విధంగా చిన్న వడుగూరు గ్రామంతో పాటు పెద్దవడుగూరు మండలంలో జరుగుతున్న వివాహాలకు, ఆపదలకు ఆర్థిక సహాయం నిరంతరాయంగా అందిస్తూ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## 24న గుడిబండలో శివదీక్ష బిల్వ దీక్ష

**– ముఖ్య అతిథులుగా శ్రీమద్ రంబాపురి జగద్గురువులు**

**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** ఇదే నెల 24న శుక్రవారం మండల కేంద్రమైన గుడిబండలోని శ్రీ గురు ప్రసన్న ఆశ్రమగద్దుగేపై సహస్రలింగం స్థాపన,సామూహిక శివదీక్ష,బిల్వదీక్ష మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీమద్ రంబాపురి జగద్గురువులు హాజరవుతారన్నా రు.స్వామి వారి ఆధ్వర్యంలో ఇష్ట లింగశీ మహాపూజా,ధర్మ సమారంభశీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.శుక్రవారం ఉదయం 9గంటలకు పూజా మహోత్సవం ప్రారంభం అవుతుందన్నారు.కావున శ్రీ గురు ప్రసన్న ఆశ్రమం భక్తులు, మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అధిక సంఖ్యలో హాజరై భక్తి కార్యక్రమం ను జయప్రదం చేసి శివుడి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆశ్రమం నిర్వాహకులు కోరారు.





# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

- రైతులు ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు
- అధికారులకు సూచించిన తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్
- రామగిరిలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం..ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- రైతులతో నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్న జేసీ మౌర్య భరద్వాజ్



**అనంతపురం. ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. వాటి పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని రెవెన్యూ అధికారులకు తెలుగుదేశం పార్టీ నేత, ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడు పరిటాల శ్రీరామ్ సూచించారు. బుధవారం రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర భరద్వాజ్ తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలకు సంబంధించి నిర్వహించిన రైతులు ఈ రెవెన్యూ క్లీనిక్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. పరిటాల శ్రీరామ్ తో పాటు జాయింట్ కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని పరిటాల శ్రీరామ్ జాయింట్ కలెక్టర్ ను కోరగా.. ఆయన ఆ దిశగా ఆదేశాలు జారీ చేశారు. మరికొన్ని సమస్యలకు నిర్దేశిత సమయంలో పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. రామగిరి నుంచి 100, కనగానపల్లి నుంచి 40, చెన్నేకొత్తపల్లి నుంచి 14అర్జీలను ఈ కార్యక్రమంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ భూసమస్యలపై ఎంతో మంది రైతులు సుదీర్ఘ కాలం పాటు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇందులో కొందరు అధికారులు సరిగా పట్టించుకోక పోవడం ఓ కారణమైతే.. మరికొన్ని చోట్ల రైతులు పంతానికి పోవడం మరో సమస్యగా ఉందన్నారు. కేవలం కొంత భూమి విషయంలో ఏర్పడిన వివాదానికి మొత్తం భూమిని సాగు చేయకుండా వదిలేసినసంఘటనలు కూడా చూస్తున్నామన్నారు. కొంత మేర రాజీ మార్గంలో వెళ్తే.. చాలా సమస్యలకుపరిష్కారంలభిస్తుందన్నారు. మరికొన్నింటికి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులపరంగాచర్యలుతీసుకోవాల్సినవి ఉన్నాయని, అందుకే ప్రభుత్వం రెవెన్యూ క్లీనిక్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడికి వచ్చిన అర్జీలకు కచ్చితమైన పరిష్కారం చూపిస్తారని.. అలా చూపని పక్షంలో ఎందుకు సమస్య పెండింగ్ లో ఉందన్నది కూడా వివరణ ఇస్తారని వారు స్పష్టం చేశారు. భూసమస్యలు లేకుండా చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిచంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని శ్రీరామ్ పేర్కొన్నారు.

# అక్రమ కేసుపై ఎస్పీకి ఫిర్యాదు

- తప్పుడు ఫిర్యాదుతో కేసు కట్టించిన కానిస్టేబుల్ భాస్కర్ నాయుడుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి
- గుంతకల్లు డీఎస్పీకి రెఫర్ చేసిన ఎస్పీ పి.జగదీష్




**గుత్తి, ఏప్రిల్ 22 మనంన్యూస్ :** గుత్తి పోలీస్ స్టేషన్‌లో గతంలో పని చేసిన భాస్కర్ నాయుడు పై బుధవారం మనం రిపోర్టర్ భరత్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ కు ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారని భరత్ ఎస్పీ జగదీష్ కు విన్నవించాడు.ఫిర్యాదు వివరాల ప్రకారం, జనవరి 25న గుత్తిలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మనం రిపోర్టర్ మరియు ఆంధ్ర పత్రిక రిపోర్టర్ కలిసి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న భాస్కర్ నాయుడు మనం రిపోర్టర్ భరత్‌ను కులం పేరుతో కించపరుస్తూ దుర్భాషలాడాడు.ఈ విషయాన్ని రిపోర్టర్ వెంటనే ఎస్ఐ సురేష్ మరియు సీఐ రామారావుకు తెలియజేయగా, వారు సర్దిచెప్పి పంపించినట్లు తెలిపారు. అయితే ఈ ఘటనను అనుకూలంగా మలుచుకున్న భాస్కర్ నాయుడు, తరువాత పథకం ప్రకారం ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసి, తనపై విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో కేసు నమోదు చేయించినట్లు రిపోర్టర్ భరత్ పేర్కొన్నారు.తనపై నమోదు చేసిన కేసు తప్పు అని, న్యాయం చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీకి విన్నవించాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని ఆయన కోరారు. అర్జీని గుంతకల్లు డిఎస్పి కి ఎస్పీ పి.జగదీష్ రెఫర్ చేశారు

## రీసర్వే సమస్యలు లేకుండా పుస్తకాలు అందిస్తాం

**బత్తలపల్లి, ఏప్రిల్ 22 మనంన్యూస్ :** రీ సర్వే గ్రామాలలో రెవెన్యూ సమస్యలు లేకుండా రైతుల సహకారంతో పట్టాదార పాసుపుస్తకాలు కొత్తవి అందిస్తామని బత్తలపల్లి తహసిల్దార్ స్వర్ణలత సూచించారు. బుధవారం మండలం పరిధిలోని ఓబులాపురంలో రైతులతో సమావేశం నిర్వహించి వారి నుంచి వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ సత్య సాయి జిల్ రాజశ్రీ రెవెన్యూ డివిజనల్ అధికారి ధర్మవరం వారి ఆదేశాల మేరకు ఓబుళాపురంగ్రామమునందుజూన్ నెలకు సంబంధించి రీ సర్వే పూర్తిగా అయిన గ్రామమునకు వచ్చు రాజముద్రతో గల పట్టాదారు పాస్ పుస్తకములో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తుగా డ్రాఫ్ట్ పట్టాదారు పాసు పుస్తకములను రికార్డులు తనిఖీ చేసి, రైతుల ఇళ్ల దగ్గరకు వెళ్లి వారి యొక్క భూమి వివరాలు మరియు వారి యొక్క వ్యక్తిగత విషయాలు రైతులకు వినిపించి వాటిలో పొరపాట్లు సరిదిద్దడానికి గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వే అధికారులు పరిశీలన జరుగుచున్నది. ఓబుళాపురం రెవెన్యు పొలం సంబంధిత రైతులు జాయింట్‌లో ఉన్న రైతులు వాటినీ స్ప్లిట్టింట్ చేసుకోవలసినదిగా గ్రామ సభ నిర్వహించి తెలియజేయడమైనది కావున ప్రతి ఒక్క రైతుకు



సంబ ంధించిన డ్రాఫ్ట్ పాసుబుక్ యొక్క సమాచారం వినిపించి అందులో పొరపాట్లను సరిచేస్తున్నారు కావున ఓబుళాపురం రెవెన్యూ రైతులు సహకరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ షణ్ముఖ కుమార్ యాదవ్, వీఆర్వో రాజశేఖర్, గ్రామ సర్వేయర్ సాయి చరణ్ పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ సెంటర్ ఇక అనంతలోనే

**అనంతపురం. ఏప్రిల్ 22 మనంన్యూస్‌ప్రతినిధి :** రాయలసీమ ప్రాంత న్యాయవాదుల కోసం ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ నిర్వహణకు అనంతపురాన్ని పరీక్షా కేంద్రంగా గుర్తిస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కీలక నిర్ణయం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ ఆలూరు రామిరెడ్డి నిరంతర కృషి, పట్టుదల ఫలితంగా సాధ్యమైందని న్యాయవాదులు పేర్కొన్నారు.2019 సంవత్సరానికి మునుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ.ఐ.బి.ఈ పరీక్ష నిర్వహణకు కేవలం విశాఖపట్నం మాత్రమే ఒకే కేంద్రంగా ఉండేది. దీనివల్ల రాయలసీమ, ఇతర ప్రాంతాల న్యాయవాదులు పరీక్షరాయడానికిదూరప్రాంతాలకు ప్రయాణించాల్సి వచ్చేది.అయితే ఆలూరు రామిరెడ్డి బార్ కౌన్సిల్ఆఫ్ఇండియాసభ్యునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత, రాష్ట్రంలోని న్యాయవాదుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని తిరుపతి , విజయ వాడలతో పాటు నేడు అనంతపురము వంటి ప్రాంతాలలో కూడా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయించడంలో విశేష పాత్ర పోషించారని న్యాయ వాదులు కొనియాడారు.గత ఐదు సంవత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు ఏ.ఐ.బి.ఈ కేంద్రాలు ఏర్పాటుకావడందక్షిణ భారత రాష్ట్రాలలో ప్రత్యేకమైన విజయంగా నిలి చింది. ఇది రాష్ట్ర న్యాయవాదుల అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి, కృషికినిదర్శనం.ఇకనుంచిరాయలసీమ ప్రాంతానికి చెందిన న్యాయవాదులు అనంతపురం, తిరుపతి వంటి సమీప కేంద్రాల లోనే ఏ.ఐ.బి.ఈ పరీక్షలు రాయగలుగుతారు. దీని వలన సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు, పరీక్షలకు సులభంగా హాజరు కావడానికి వీలు కలుగుతుంది. తిరుపతి, విజయవాడలతో పాటు అనంతపురంలో కూడా పరీక్షా కేంద్రంఏర్పాటుచేయించడం ద్వారా రాయలసీమ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి: ఎమ్మెల్యే కందికుంట

**కదిరి ఏప్రిల్ 22 మనం న్యూస్:** కదిరి నియోజవర్గంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కదిరి నియోజకవర్గంలోని అధికారులతో బుధవారం ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి





నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా విధి నిర్వహణలో అకింతభావంతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సిబ్బంది పనితీరు కూడా మెరుగు పర్చుకోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ



**కదిరి రూరల్ ఏప్రిల్ 22 మనంన్యూస్:** కదిరి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రంలోని కదిరి మండల ఆర్ఎస్కే సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవో శ్రీహరి నాయక్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎండిఎస్ పద్ధతి ద్వారా పశువులకు మేత .పాల ఉత్పత్తి పెరుగుదల. నేల ఆరోగ్యం మొదలగు వానపాములు పెరుగుదల బాయోమాస్ వృద్ధి వంటి ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ వన్ క్యాడర్ భాస్కర్ నాయుడు ఆఫ్ మూన్ మోడల్ పై వివరించడం జరిగిందన్నారు.వర్షా దార ప్రాంతాలలో అర్ధచంద్రాకార మట్టికట్టల ద్వారా నీటి నిల్వ, నేల సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు .పిల్లెటైజేషన్ విధానం పై ఎల్ వన్ క్యాడర్ రామానుజులు ప్రదర్శన నిర్వహించి విత్తనాలను బీజామృతంతో బంక మట్టి ఘనజీవంతం బూడిదతో శుద్ధి చేసి నీడలో ఆరబెట్టి ఎత్తుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా విత్తనాలు ఆరు నెలల వరకు సజీవంగా ఉండి తగిన వర్షం పడగానే మొలకెత్తుతాయని వివరించడం జరిగినది. అలాగే ఘనజీవాంశం ద్రవదివామృతం ఇన్పుట్స్‌పై అవగాహన కల్పించడం జరిగినది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని అధికారులు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ తో పాటు ఏ ఈ ఓ లు లావణ్య ప్రశాంతి ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# నా సిన్ పాఠశాలలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

### – సీడీపీవో డాక్టర్ శాంతలక్ష్మి అవగాహన

**గోరంట్ల, ఏప్రిల్ 22మనం న్యూస్ :** మండలంలోని పాలసముద్రం పంచాయతీ పరిధిలోని నాసిన్ పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో “పోషణ పక్వాడ” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో డాక్టర్ శాంతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు, తల్లిదండ్రులకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాసిన్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, ఉపాధ్యాయులు శివాంగి, అనామిక, బల్కిస్, ఇర్ఫాన్, అంజు మేడం తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు సమతుల ఆహారం అత్యవసరమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అలవాటు చేయాలని సూచించారు. జంక్ ఫుడ్, ప్యాక్డ్ ఫుడ్‌లను పూర్తిగా తగ్గించి, ఇంట్లో తయారుచేసిన ఆరోగ్యకరమైన పదార్థాలు, పండ్లు ఇవ్వాలని తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి పాఠశాలలో ఫ్రూట్ బ్రేక్ సమయాన్ని కచ్చితంగా అమలు చేసి, పిల్లల్లో పండ్లు తినే అలవాటును పెంపొందించాలని సూచించారు. బిస్కెట్లు, చిప్స్, కేక్, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లలో పోషక విలువలు తక్కువగా ఉండి, కేవలం కార్బోహైడ్రేట్లు మాత్రమే ఉంటాయని, అవి ఆరోగ్యానికి మేలు




చేయవని తెలిపారు.అదేవిధంగా పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించి, బాహ్య క్రీడలను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎక్కువసేపు మొబైల్, టీవీ వాడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గి, నిరాసక్తత పెరుగుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి సమయం గడపడం ద్వారా వారి మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడవచ్చని వివరించారు. “మన సమాజం మానవ వనరులపై పెట్టుబడి పెడితే, భవిష్యత్తులో అభివృద్ధి రూపంలో ఫలితాలు కనిపిస్తాయి” అని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, క్రమశిక్షణతో జీవనం ద్వారా సమాజం ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధ, అంగన్వాడీ కార్యకర్తలు సుధా, శకుంతల, నాసిన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ, బాల్య వివాహాలు, 104 వాహనం వీటిపై అవగాహన

**గాండ్లపెంట ఏప్రిల్ 22 మనం న్యూస్:** వడదెబ్బ, బాల్య వివాహాలు 104 కార్యక్రమము పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాండ్లపెంట పరిధిలోని టి పి తాండ నందు బుధవారం వడదెబ్బ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ఏర్పాటు చేసి వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగలకుండా తీసుకొనవలసిన జాగ్రతలు తెలియపరచి వడదెబ్బ బారిన పడకుండా వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటల లోపు మధ్యాహ్నం 4 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరిగా తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని,పౌష్టికాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఆరోగ్య కార్యకర్తలు కె. శ్రీనివాస రెడ్డి, ఎం. శ్రీనివాస రెడ్డి, తబమ్ ఆశా కార్యకర్తలు పుష్ప, శ్యామలమ్మ 104 సిబ్బంది కార్తీక్,రాజు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నైపుణ్యాలకు నూతన దిశ...ఉపాధి అవకాశాలకు బాటలు

**నల్లచెరువు ఏప్రిల్ 22 మనం న్యూస్ :**
మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఏపీ ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది విశేషంగా హాజరై ఉత్సాహంగా పండగ వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీసీడీవో అనిత హాజరై ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,వృత్తి విద్యకు సంబంధించిన పరికరాల కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వొకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థుల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారు తీర్చిదిద్దబడుతున్నారని తెలిపారు. ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ విజిట్స్ ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతూ భవిష్యత్తు ఉపాధి అవకాశాలకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు.తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను నిజ జీవితంలో ఎలా ఉపయోగించాలో ఈ ఇంటర్న్‌షిప్ వృతి విద్యా కోర్సుల తెలుస్తుందన్నారు. చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగం కోసం వేచి ఉండకుండా ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి దీని ద్వారా పని చేసే విధానం, సమయపాలన, టీమ్ వర్క్ వంటి నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ

## ఏపీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం

కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబాఫక్రుద్దీన్, వృత్తి విద్య సమన్వయకర్త నరేంద్ర పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు పరిశ్రమల సందర్శనలు, ఇంటర్న్‌షిప్ అనుభవాల ద్వారా వాస్తవ పనితీరును నేర్చుకుంటున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇండస్ట్రీ విజిట్స్ వల్ల ప్రత్యక్షంగా పనిని గమనించి నేర్చుకునే అవకాశం లభించిందని తెలిపారు. ఇంటర్న్‌షిప్ అనంతరం కిట్లు, స్టైపెండ్ అందుకోవడం తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి వృత్తి విద్యను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### – ఎంఈఓ తిరుపాల్ నాయక్



వొకేషనల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల్లో కేవలం సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా పనిని చేయగల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్‌గా నేర్చుకోవడం వల్ల వారి ఆత్మవిశ్వాసం పెరుగుతోం దని చెప్పారు.ప్రతి విద్యార్థి తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించుకునే అవకా శాన్ని ఇది కల్పిస్తోందన్నారు.

### – జిసిడిఒ అనిత



వృత్తి విద్య ద్వారా విద్యార్థుల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంపొందుతాయని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు ఇది పునాది అవుతుందని తెలిపారు.వొకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను సాధించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు.

### – పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబా ఫక్రుద్దీన్



ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమల వాతావరణానికి పరిచయం చేస్తాయని వివరించారు.ఇది వారి కెరీర్ ఎంపికలో స్పష్టత తీసుకువస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇటువంటి వృత్తి విద్య కోర్సులు ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### విద్యార్థి మహిత్



పరిశ్రమల సందర్శనల ద్వారా యథార్థ పనితీరును దగ్గరగా గమనించే అవకాశం కలిగిందన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాన్ని ప్రాక్టికల్‌గా అమలు చేయడం ద్వారా విషయంపై స్పష్టత పెరిగిందని తెలిపారు. పని పట్ల ఆసక్తి పెరగడంతో పాటు నైపుణ్యాలలో గణనీయమైన మెరుగుదల కనిపించిందన్నారు.

### – విద్యార్థి అమృత



ఇంటర్న్‌షిప్ పూర్తయ్యాక అందిన కిట్లు, స్టైపెండ్ తమలో విశ్వాసాన్ని పెంచాయని అన్నారు.స్వయంగా పనిని చేయగలమనే ధైర్యం కలిగిందని తెలిపారు. పరిశ్రమల అనుభవం వల్ల సమయపాలన, బాధ్యత వంటి గుణాలు అలవడ్డాయని చెప్పారు. వృత్తి విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు పొందామని అభిప్రాయపడ్డారు.



## బాల్యవివాహాల నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన

**గోరంట్ల, ఏప్రిల్ 22 మనం న్యూస్:** పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలోబాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల సూచనలతో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో “బాలికా శక్తి చైతన్య ప్రచార రథం” ద్వారా ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా కొలిమి చింతమాను వీధి, పులేరు రోడ్‌లోని సంచార జాతుల నివాస ప్రాంతాలు మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో కమ్యూనిటీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంలో తోలుబొమ్మలాట, ఎల్ఈడి ప్రదర్శనల ద్వారా బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, బాల్యవివాహ నిషేధ చట్టం--2006, బాలల పైన లైంగిక దాడుల నుండి రక్షించబడే చట్టం, మరియు గుడ్ టచ్ బ్యాట్ టచ్ -- బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ప్రజలకు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎంపీడీవో కమలాబాయి, ఎస్సై నిర్మల, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, కౌన్సిలర్ శివలత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ భక్తవత్సలం, ఉపాధ్యాయులు జగదీష్ పవన్, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



**గోరంట్ల ఏప్రిల్ 22 మనం న్యూస్ :** పట్టణంలో ని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోమండల అభివృద్ధి అధికారి కమలాభాయి మాట్లాడుతూ విద్యే భవిష్యత్తు జీవితానికి పునాది అని, బాల్యవివాహాలు విద్యాభ్యాసాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ శివలత బాల్యవివాహాల దుష్ప్రభావాలపై వివరించి, విద్యార్థులు చైతన్యవంతులవ్వాలని సూచించారు. స్థానిక సి నిర్మల చట్టపరమైన అంశాలను వివరించగా, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యలు, జీవిత విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ భక్తవత్సలం , సభ్యులు జగదీశ్వర్, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి క్రీడల పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో పాల్గొనుటకు కర్నూల్ జిల్లా గోనగుండ్లకు వెళ్తున్న 12 మంది విద్యార్థులకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ చెక్కును జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జీఎం సురేష్ , పాఠశాల పీఈటీ తేజస్విని, ప్రిన్సిపాల్ చంద్రకళకి ఎంపీడీవో, ఎస్ఐల చేతుల మీదుగా అందించారు.

## చలివేంద్రం ప్రారంభం



**అమడగూరు ఏప్రిల్ 22( మనం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో బుధవారం, తహసిల్దార్ మారుతి ప్రకాష్, ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తొలిత చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి ప్రకాష్, మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా ప్రజలు, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, వికలాంగులు సమస్యలు పరిష్కారం కోసం వచ్చే ప్రజల సౌకర్యం కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా ఎండలు తీవ్రత దృష్ట్యా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థ కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో వివిధ సమస్యల కోసం వచ్చే ప్రజలు వేషవి దృష్ట్యా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దాహార్తి కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుటే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజలు, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఏఎస్ మారుతి ప్రకష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆపరేటర్ మంజునాథ్, శివరాం రెడ్డి, నరేష్ నాయకులు నంజప్ప,తదితరులు పాల్గొన్నారు.

## కదరంపల్లిలో తాగునీటి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యేని అభినందించి, హర్షం వ్యక్తంచేసిన ఆ గ్రామస్తులు**



**కుందుర్పి ఏప్రిల్ 22 మనంన్యూస్** :మండలంలోని మహంతపురం పంచాయతీ కదరంపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగునీటి సమస్య అధికంగా ఉండటంవలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నాయకులు , గ్రామస్తులు ఇటివలే వెల్లి మన ఎమ్మెల్యే , అమిలినేని సురేంద్రబాబు వద్ద ఏక కరువు పెట్టారు. ఈ క్మములోనే వెంటనే స్పందించి కదరంపల్లిలో గ్రామంలో నెలకొన్న తాగునీటి కట కటగా నెలకొన్నది గుర్తు ఎరిగి ఎమ్మెల్యే అమిలినేని , ఆ గ్రామంలో బోర్ వేయించాడు.తద్వార నీళ్లు వెను వెంటనే సమృద్ధిగా పడటం జరిగింది.ఫలితంగా బుధవారం నూతన బోర్ లో మోటార్ విడిచి నీళ్లు బాగా రావడం చూసి నాయకులు, ఆ గ్రామ ప్రజల సంతోషంతో వ్యక్తం చేశారు , మా దాహర్తినిఅఘబేఘలా మిదుగా దాహోర్తిని తీర్చిన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే వారికి అగ్రామస్థులు టిడిపి నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..

## రాష్ట్రంలో విద్యా వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి : ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్ ఏప్రిల్ 22 మనం న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎంఈఓ చిన్నకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంక్షేమ కార్యక్రమాలు. పథకాలు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ





పథకాల ద్వారా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి నైపుణ్యతను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థుల కోసం నూతన భవనాలు. పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ పాఠశాలలోని సమస్యలపై ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వీటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు ఎంఈఓ చిన్ని కృష్ణ రూరల్ మండల కన్వీనర్ హరి స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను మాజీ మున్సిపల్ చైర్మన్ దిల్షా దున్నిసా బహుద్దిన్ గవ్వల శ్రీనివాసులు నాయకులు గంగులప్పా రామచంద్ర పుల్లయ్య భార్గవ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు హరినాథ్ రెడ్డి. ఉపాధ్యాయులు . విద్యార్థులు వారి తల్లిదండ్రులు నియోజకవర్గ కూటమి నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 2 అంగన్వాడీలో పోషణ పక్వాడ

**– ఏ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, సూపర్వైజర్ గంగాదేవి**

**అమడగూరు , ఏప్రిల్ 22( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలోని 2అంగన్వాడి కేంద్రంలో, ఏ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు, బాలింతలు టెలివిజన్, సెల్ ఫోన్లు ఎక్కువగా వినియోగించడం వల్ల అనారోగ్యాలకు గురవుతరని, వాటి వల్ల ఎన్నో అనార్థాలకు దారి తీస్తుందన్నారు. వీటిని వినియోగించడం, తగ్గిస్తే మంచి ఆరోగ్యం వంతులుగా తయారవుతారన్నారు. అలాగే చిన్నారులు జింక్ ఫుడ్ , మసాలా దినుసులు, కురుకుర, తదితర జింక్ ఫుడ్ లకు దూరంగా ఉండి చిరుధాన్యాలు వినియోగించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చున్నారు.ఈ సందర్భంగా సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి లు మాట్లాడుతూ రోజువారి ఆహారంలో భాగంగా పప్పు ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, వంటి పోషకాలు సమతుల్యంగా ఉండాలని వారు తెలిపారు. అలాగే చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆహారం ఎలా తయారుచేసి ఎలా వినియోగించు కావాలి అన్న వాటిపై అవగాహన నిర్వహించారు. అలాగే ఇంట్లో లభ్యమయ్యే



వ్యర్థ పదార్థాలతో చిన్నారులకు ఉపయోగపడే విధంగా బొమ్మలు ఎలా తయారు చేయాలో చిన్నారుల తల్లిదండ్రులకు డెమో ద్వారా అర్థమయ్యే రీతిలో చూపించి అవగాహన నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు బొమ్మలు, కథలు, పుస్తకాలు, ప్రీస్కూల్ విద్యకు సంబంధించిన మెటీరియల్ తో పాటు, మౌలిక సదుపాయాలు అందజేస్తున్నామన్నారు. అలాగే చిన్నారులు దైవ సేవతో సమానం కావడంతో పలువురు సేవా తత్పరులు అంగన్వాడి కేంద్రాలకు తగిన ప్రోత్సాహకాలు, విరాళాలు అందజేయాలని గ్రామస్తులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రమాదేవి, స్వర్ణ, కృష్ణమ్మ, స్వాతి, సరస్వతి, రామలక్ష్మమ్మ, మంజుల, సునీత,ఐ సి డి ఎస్ సిబ్బంది, ఆయాలు,చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.



## శింగనమలలో మానవత్వాన్ని చాటిన నాయకత్వం

**కంచి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...**

**శింగనమల ఏప్రిల్ 22 మనం న్యూస్:** శింగనమల మండల పరిధిలోని పి. జలాలపురం గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చర్మల రామచంద్ర మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ తరిమెల గ్రామానికి చెందిన కంచి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్ర భార్య తొలిసేమ్మ కి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి కంచి రెడ్డి కరుణాకర్ రెడ్డి సహాయంగా ఆర్థిక మద్దతు అందించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి తోడుగా నిలిచి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ చర్యకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ శింగనమల నియోజకవర్గ పరిశీలకులు కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు శెట్టిపల్లి నరసింహ రెడ్డి , చిల్లారి ఓబీ రెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్ రెడ్డి చిల్లారి శ్రీకాంత్ రెడ్డి, సి. జయచంద్ర రెడ్డి రాజు శివ నాగప్ప నారాయణప్ప , రామాంజీనేయులు నాగమ్మ రామాంజనేయులు, నారాయణ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో పెళ్లి అనేది ఎంతో పవిత్రమైన బంధం : ఎమ్మెల్యే పల్లె సింధూర

**కొత్త చెరువు ఏప్రిల్ 22 మనంన్యూస్ :**

ప్రతి కుటుంబంలో పెళ్లి అనేది ఎంతో పవిత్రమైన బంధం అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఆమె భర్త పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఆమె భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి కొత్త చెరువు మండలం చిన్న బోయనపల్లికి చెందిన చిన్న బాలప్ప కుమార్తె హరిత వెడ్స్ సందీప్ నిశ్చితార్థ కార్యక్రమం బుధవారం బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి వద్ద ఉన్న ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నిశ్చితార్థ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ బంధాలు, సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి శుభకార్యాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిప్ శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ టిడిపి జిల్లా రైతు సంఘం నాయకుడు సాలక్క గారి శ్రీనివాసులు, రామకృష్ణ, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



# గోరంట్ల రాజకీయాలకు మార్గదర్శి : మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప



**గోరంట్ల ఏప్రిల్ 22 మనం న్యూస్:** గోరంట్ల ప్రాంత రాజకీయాల్లో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసిన నాయకుడు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, తన కృషి, నిబద్ధతతో రాజకీయాల్లో ఎదిగి ప్రజల మన్ననలు పొందిన అరుదైన నేతగా నిలిచారు. గోరంట్లకు రాజకీయ అవగాహనను పరిచయం చేసిన నాయకుడిగా నిమ్మల కిష్టప్ప పేరు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆ కాలంలో రాజకీయాలంటే ఏమిటో తెలియని ప్రజలకు, కార్యకర్తలకు ఆయన మార్గనిర్దేశం చేసి ప్రజాస్వామ్య విలువలను నేర్పించారు. నేడు గోరంట్లలో ఉన్న చాలా మంది నాయకులు, కార్యకర్తలు ఆయన వద్దే రాజకీయ పాఠాలు నేర్చుకున్న వారేనని స్థానికంగా చెబుతుంటారు. నిమ్మల కిష్టప్ప వ్యక్తిత్వంలో ముఖ్యమైన అంశం -- అవినీతికి ఆమడ దూరం. రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా స్వచ్ఛమైన ప్రజా సేవతో తన పేరు నిలబెట్టుకున్నారు. నిజాయితీ, పారదర్శకత ఆయన రాజకీయ జీవితానికి మూల సూత్రాలుగా నిలిచాయి. తెలుగుదేశం పార్టీలో ఆయనకు ఉన్న గౌరవం కూడా ప్రత్యేకమే. పార్టీకి చెడ్డపేరు రానీయకుండా, క్రమశిక్షణతో పని చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను వినడం, వాటికి పరిష్కారం చూపడం ఆయనకు అలవాటు.

అందుకే ఆయనను "మంచికి మారుపేరు"గా పలువురు అభివర్ణిస్తారు. మాజీ ఎంపీగా తన పదవిలో ఉన్న సమయంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి గోరంట్ల ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. రాజకీయాల్లో విలువలు కాపాడుకుంటూ, వ్యక్తిగత లాభాలకు దూరంగా ఉండి ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగిన నిమ్మల కిష్టప్ప ప్రస్థానం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన చూపిన మార్గం గోరంట్ల రాజకీయాలకు దిశానిర్దేశం చేసినదిగా చెప్పుకోవచ్చు.

# ప్రతి నీటి చుక్కను సంరక్షించాలి... చుక్క చుక్కగా సేవ్ చేస్తేనే భవిష్యత్తు సేఫ్

**- నీటి విలువ తెలిసినవాడే నిజమైన భవిష్యత్తు నిర్మాత**
**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.**
**-ధరిత్రి దినోత్సవం సందర్భంగా 'జలధార--జలహారతి' కార్యక్రమం..**



**పుట్టపర్తి, ఏప్రిల్ 22మనం న్యూస్ :** ప్రతి నీటి చుక్కను సంరక్షించడం ద్వారానే భూమాతను కాపాడుకోగలమని, నీటిని పొదుపు చేస్తే అదే భవిష్యత్తులో మనల్ని కాపాడుతుందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా పుట్టపర్తిలోని సాయి ఆరామంలో జిల్లా ఎన్జీవోల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 'జలధార--జలహారతి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ చెరువులు, ఇంకుడు ట్యాంకులు నిర్మించుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు. నీటి భద్రతలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిన గొల్లపల్లి తండ, గండ్లపెంట గ్రామాలను అభినందించారు. అలాగే పర్యావరణ పునరుజ్జీవనంలో విశేష ఫలితాలు సాధించిన టింబక్టు కలెక్టివ్ 'కల్పవల్లి' ప్రాజెక్టును ప్రశంసించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల 'జలధార--జలహారతి' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ గ్రామాల్లో అవసరమైన నీటి సంరక్షణ పనులను రైతు సేవా కేంద్రాల ద్వారా అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇళ్ల వద్ద గ్రే వాటర్ నిర్వహణ కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. యాక్సియన్ ఫ్రాటర్నా డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ, 'రిడ్జ్ టు వ్యాలీ' విధానం ద్వారా వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో తొమ్మిది స్వచ్ఛంద సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి నీటి సంరక్షణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఎంఏ పిడి విజయ్ ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డిపిఓ కృష్ణయ్య, నీటిపారుదల అధికారి గురుమూర్తి, మార్కెటింగ్ ఈడీ హాఫీజుల్లా, ఏపీఎంఐపీ అధికారి సుదర్శన్, ఫిషరీస్ ఈడీ చంద్రశేఖర్ రెడ్డి, బబ్లూ గంగూలీ, సి. భానుజ, బక్తర్ వలి తదితరులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సకాలంలో సరుకుల పంపిణీ తప్పనిసరి

**- టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి**



**గోరంట్ల, ఏప్రిల్ 22 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణం మరియు మండల పరిధిలోని అన్ని రేషన్ షాపుల్లో ప్రతి నెలా నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయాలని టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆదేశించారు. బుధవారం గోరంట్ల టీడీపీ కార్యాలయంలో రేషన్ షాప్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బియ్యం, పంచదార, నూనె వంటి నిత్యావసర సరుకులు ఎలాంటి ఆలస్యం లేకుండా అందాలని స్పష్టం చేశారు. సరుకుల పంపిణీలో ఎక్కడా అక్రమాలు, తేడాలు చోటుచేసుకోకుండా పూర్తి పారదర్శకత పాటించాలని డీలర్లకు సూచించారు.అలాగే, కొంతమంది ప్రాంతాల్లో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సరుకుల కొరత, తూకంలో లోపాలు, ఆలస్యం వంటి అంశాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సరుకుల పంపిణీ జరిగితేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు.రేషన్ కార్డు దారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయవద్దని డీలర్లకు సూచించారు. అవసరమైతే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవాభావంతో పనిచేయడం ప్రతి డీలర్ బాధ్యత అని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా చట్టాలపై అవగాహన ర్యాలీ

**పరిగి ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలో పోలీసులు -సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భద్రత, బాలికల భద్రతపై బాలికల హక్కులపై, మహిళా చట్టాలపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రవికుమార్ సమక్షంలో బీరలింగేశ్వర ఆలయంలో అవగాహన సదస్సుకు భారీగా మహిళలు-విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని మహిళా సంఘాల సభ్యులు,పోలీసులు, విద్యార్థులు, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నగర స్థాయి కార్పొరేట్ విద్యను అందించడమే మా లక్ష్యం

**- జీఎస్ చైర్మన్ అనిల్ మల్లం**



**నల్లచెరువు ఏప్రిల్ 22 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని జీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతన యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం పూజా కార్యక్రమం శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ అనిల్ మల్లం, డైరెక్టర్ రామ్ మారిశెట్టి ఆధ్వర్యంలో గణపతి,మహాలక్ష్మీ,సరస్వతి దేవతల పూజలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. పూజ అనంతరం చైర్మన్ అనిల్ మల్లం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు నగర స్థాయి, కార్పొరేట్ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్య బాధ్యతలు స్వీకరించామని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు,సాంకేతిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. డైరెక్టర్ రాము మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, తల్లిదండ్రుల సహకారం అత్యంత అవసరమని అన్నారు. అడ్మిషన్ల కోసం ఆసక్తి గల తల్లిదండ్రులు 9032222495, 8008462068 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థినీలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది , గ్రామస్తులు పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులకు మార్కుల జాబితాను విద్యార్థుల తల్లిదండ్రుల చేత అందజేశారు.

## కుటుంబంలో పవిత్ర బంధమే వివాహం

**- నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి...**

**శ్రీ సత్య సాయి జిల్లా ఏప్రిల్ 22 మనం న్యూస్ :** వివాహం ప్రతి కుటుంబంలో అత్యంత పవిత్రమైన బంధమని, ప్రేమతో నిండు నూరేళ్ల కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహాలకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తచెరువు ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో టిడిపి నాయకుడు సంఘాలప్ప కుమార్తె శ్రావణి--రాంప్రసాద్ వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన రవికుమార్--నాగేశ్వరి వివాహంలో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో చౌడపల్లి గ్రామానికి చెందిన సుగుణమ్మ--అశోక్ వివాహానికి, నల్లమాడ మండలం మసకవంకపల్లికి చెందిన భాను ప్రకాష్ వివాహానికి కదిరి పట్టణంలోని అమృత కళ్యాణ మండపంలో జరిగిన వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, దాంపత్య జీవితం పరస్పర గౌరవం, ప్రేమతో కొనసాగితేనే సుఖసంతోషాలు నిలుస్తాయని తెలిపారు. సమాజంలో కుటుంబ వ్యవస్థ బలపడటానికి ఇలాంటి శుభకార్యాలు కీలకమని పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా కొత్తచెరువు, పుట్టపర్తి, బీడుపల్లి, గోరంట్ల, ఓడిచెరువు, నల్లమాడ, కదిరి ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం తనకు ముఖ్యమని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు, శ్రీరాములు, జయచంద్ర, జీవి ఆదినారాయణ, శివారెడ్డి, లక్ష్మీనారాయణ, హరి ప్రసాద్, నాగేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ శివప్రసాద్, అలాగే ఓడిచెరువు, నల్లమాడ మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి

– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, ఏప్రిల్ 22 మనంన్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అధికారులను మంగళవారం ఆదేశించారు. కదిరి మున్సిపల్ కార్యాలయంలో కదిరి నియోజకవర్గంలోని అధికారులతో బుధవారం ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా విధి నిర్వహణలో అకింతభావంతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సిబ్బంది పనితీరు కూడా మెరుగు పర్చుకోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలన్నారు. కదిరి నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్దే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

– ముఖ్య అధితిగా హాజరై డ్వాక్రా సంఘ యానిమీటర్లకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, ఏప్రిల్ 22 మనంన్యూస్:** గ్రామ సంఘం సహాయకులు ( యానిమేటర్లుకు సెల్ ఫోన్‌లను నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతులమీదుగా మంగళవారం యానిమేటర్లకు అందించారు. కదిరి పట్టణం కోనేరు దగ్గర గల ఆకాష్ ఫంక్షన్ హాల్ నందు డి.ఆర్.డి.ఎ వెలుగు ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ సంఘం సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించుచున్న 5స్త్ర స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యానిమేటర్స్ కు 5స్త్ర స్మార్ట్ ఫోన్లను అందజేసి గ్రామీణ స్థాయిలో మహిళా సాధికారతను ప్రోత్సహించడం, పరిపాలనలో డిజిటల్ సాంకేతికతను భాగం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.సాంకేతికతను సద్వినియోగం చేసుకుని, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాలని సిబ్బందికి తెలియజేసి కార్యక్రమానికి విచ్చేసిన యానిమేటర్స్ అందరికి బోజనాలు ఏర్పాటు చేసి వడ్డించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, వెలుగు సంస్థ , మహిళా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వచంద్ర కమిషన్ సభ్యులు పర్వీన్ భాను, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

-వ్యర్థం కాదు... వనరే... రీసైక్లింగ్‌తో పర్యావరణ రక్షణ...
-పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం...
-పర్యావరణ హిత విధానాలపై కలెక్టర్ సమీక్ష..
-గ్రీన్ జిల్లా లక్ష్యంగా ముందడుగు
– చెత్త తగ్గించండి... ప్రకృతిని కాపాడండి.. కలెక్టర్



**పుట్టపర్తి, ఏప్రిల్ 22 మనం న్యూస్ :** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన అధ్యక్షతన 'సర్క్యులర్ ఎకానమీ కమిటీ' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టడం అత్యవసరమని తెలిపారు. వ్యర్థాలను పునర్వినియోగయోగ్యమైన ఉత్పత్తులుగా మార్చే ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రీసైక్లింగ్ విధానాలను మరింత బలోపేతం చేసి, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో భాగంగా పలువురు వ్యాపారవేత్తలు వ్యర్థాల రీసైక్లింగ్‌కు సంబంధించిన ప్రాజెక్టులపై ప్రెజెంటేషన్లు ఇచ్చారు. జిల్లాలో రీసైక్లింగ్ పరిశ్రమలను స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు తమ ప్రాజెక్టు ప్రతిపాదనలను స్థిర ఆస్తుల వివరాలతో సహా సమగ్రంగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు, వాటి పనితీరు, ప్రభుత్వ నిబంధనల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో త్రి ఆర్ రీసైక్లర్స్ ప్రతినిధి ఆదిల్, మోహన్ నాయక్, కె ఎం పి ఆర్ పవర్ ప్రతినిధి అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీపీసీబీ ఈఈ ఎమ్. శశికల, డిపిఓ సమత, పర్యావరణ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు నో చెప్పండి... భవిష్యత్తుకు ఎస్ చెప్పండి

-దండి మార్చ్ 2.0తో యువతలో చైతన్యం..
– డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం పోలీసుల పిలుపు...

**బుక్కపట్నం, ఏప్రిల్ 22 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు "దండి మార్చ్ 2.0" పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.ఎన్. రవికుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వైబ్రెన్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ సహకారంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ఈగల్ బ్రాంచ్ ఐజీపీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఎస్సై కే. శ్రీహరి, బుక్కపట్నం ఎస్సై నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ ఎస్సై మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారు డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తాత్కాలిక ఆనందాల కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. బుక్కపట్నం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చదువులో ముందుకు సాగాలని సూచించారు. ప్రేమ వ్యామోహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల పట్ల గౌరవం, ప్రేమ కలిగి ఉండాలని చెప్పారు. సమాజంలో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్–100కు సమాచారం అందించాలని సూచించారు. వైబ్రెన్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ, "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర మార్చి 6న అనంతపురం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 22న విశాఖపట్నానికి చేరుకుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా 100 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జి. ఓబిలేసు, శ్రీనివాసులు, రాజ్ మహమ్మద్, దస్తగిరి, ఆనంద్, నాగేంద్ర, భారతి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కరాటే తో క్రమశిక్షణ : చిన్మయ విద్యాలయంలో బెల్ట్ గ్రేడింగ్

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 22:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని డిబి కాలని నందు గల డివిడిబియస్ చిన్మయ విద్యాలయంలో ఉదయం 9:00 గంటలు నుండి 12 వరకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహింప బడ్డాయి, విద్యార్థులకు ఎల్లో బెల్ట్, ఆరెంజ్ బెల్ట్ గ్రేడుల టెస్టింగ్ జరిపారు, అందులో భాగంగా ఫిట్ నెస్, వార్మ్ అప్, పంచెస్, కిక్స్, బ్లాక్స్ , సిలబస్ , కటా ప్రదర్శనలతో చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించిన తీరు అందరిని ఆకట్టుకున్నది, వారికి బెల్ట్ లు,సర్టిఫికెట్లు ప్రదానం చేశారు, కరెస్పాండంట్ డి ఎల్ భీమరాజ్ మాట్లాడుతూ ఈ విద్య ద్వారా ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను, సమయపాలనను విద్యార్థులు నేర్చుకొంటారని మానసికంగా శారీరకంగా బలంగా దృఢంగా ఉంటారని అన్నారు. ప్రిన్సిపల్ సరళ మాట్లాడుతూ కరాటే కళలో క్రమశిక్షణ ముఖ్యమైన అంశమని ఈ కళలో శారీరక బలం మాత్రమే కాకుండా మనస్సు, శరీరం రెండింటినీ నియంత్రించే స్వభావం అభివృద్ధి చెందుతుందని పాఠశాల లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు క్రమశిక్షణలు పాటిస్తూ, ధైర్యం, సహనం, ఏకాగ్రత వంటి గుణాలను నేర్చుకొంటున్నారని. "కరాటే కేవలం పోరాట కళ కాదు, జీవిత విలువలను నేర్పే మార్గం" అని తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ కేవలం రక్షణ కళ కాదు, సమగ్ర ఆరోగ్యానికి మంచి మార్గమనీ. ఈ రోజుల్లో యువత, విద్యార్థులు కరాటే నేర్చుకోవడం పెరుగుతోందనీ. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ క్రీడలో శిక్షణ పొందుతున్నవారు శారీరక, మానసిక ఆరోగ్యం సమతుల్యం చేసుకుంటున్నారనీ.కరాటే శిక్షణలో కిక్స్, పంచ్‌లు, బ్లాక్స్, స్టామినా ఎక్సర్‌సైజ్‌లు ఉంటాయి అని అన్నారు. ఇవి ఊపిరితిత్తులు బలపడటం, గుండె ఆరోగ్యం మెరుగుపడటం, బరువు తగ్గడానికి సహాయపడతాయనీ. "వారానికి మూడు సెషన్ల కరాటే చేస్తే డయాబెటిస్, బీపీ రిస్క్ 30% తగ్గుతుందనీ." అలాగే, ఇది స్ట్రెస్ తగ్గించి, ధైర్యం, ఏకాగ్రత పెంచుతుందని బ్రహ్మచారి శ్రీవత్స చైతన్య జీ అన్నారు. ఈ విజయాలు క్రమశిక్షణ ఫలితాలేనని కోచ్‌లు పేర్కొన్నారు. యువత ఈ కళను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ డి ఎల్ భీమరాజ్, ప్రిన్సిపల్ సరళ, బ్రహ్మచారి శ్రీవత్స చైతన్య జీ ,కోచ్ లు జనార్ధన్ రెడ్డి, రియాజ్ భాష, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల నియంత్రణలో సైనికుల్లా పని చేయాలి

– జిల్లా మలేరియా అధికారి
– హిందూపురంలో మలేరియా సమీక్ష సమావేశం – కీలక సూచనలు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 22:** సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రతి యొక్క మగ ఆరోగ్య సహాయకులు సైనికుల లాగా పనిచేయాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. హిందూపూర్ ఒ మడకశిర మలేరియా సబ్ యూనిట్ పరిధిలో కల మగ ఆరోగ్య సహాయకుల సమీక్ష సమావేశం డిహెచ్ హిందూపూర్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మలేరియా అధికారి చెన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మగ ఆరోగ్య సహాయకులు తమకు నిర్దేశించినటువంటి విధులయందు 100% ప్రగతిని సాధించాలని సీజనల్ వ్యాధుల యొక్క ప్రభావం ప్రజల మీద పడకుండా ముందస్తు జాగ్రత్తలుగా ఇంటింటికి తిరిగి లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి డ్రైడే ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను తెలియచేయాలని కీటక జనిత వ్యాధుల భారిన ప్రజలు పడకుండా జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధియందలి వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అధికారుల దగ్గర ప్రజల దగ్గర మంచి గుర్తింపు పొందాలని తెలియజేశారు ప్రస్తుతము ప్రతి గ్రామము ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధుల తీవ్రత కలిగిన ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. సహాయ మలేరియా అధికారి లక్ష్మీనాయక్ మాట్లాడుతూ లార్వాదశ నుండి దోమలను నియంత్రించడం ద్వారా సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా నియంత్రించవచ్చు అని తెలియజేశారు, ప్రతి ఒక్కరు రాబోయే సీజన్ నందు వ్యాధులను నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి చెన్నా రెడ్డి, జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మినాయక్, హిందూపూర్ ఒమడకశిర మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు శివన్న,షమిఉల్లా ఎంపిహెచ్ ఇఓ వెంకటేష్ , మలేరియా సూపర్వైజర్ గంగాధర్, డివిజనల్ స్థాయి మగ ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

